ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/



www.aksharamtelugudaily.com

# సుఖం అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శనివారం 3 మే 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 45 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


పాకిస్తాన్‌తో ఉద్రిక్తతల మధ్య, భారతదేశానికి అమెరికా భారీగా

## సైనిక సహాయం..!



# నేతన్నలకూ రుణమాఫీ: తుమ్మల

**హైదరాబాద్, మే 2 (అక్షరం న్యూస్)**

రైతులకు రుణమాఫీ చేసినట్లుగానే, నేతన్నలకు కూడా రుణమాఫీ చేస్తామని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. చేనేత వర్గాల సమస్యలపై క్యాబినెట్‌లో చర్చించి, త్వరలోనే విధివిధానాలు ఖరారు చేయనున్నట్లు పేర్కొన్నారు.

రైతులకు రుణమాఫీ చేసినట్లుగానే, నేతన్నలకు కూడా రుణమాఫీ చేస్తామని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. చేనేత వర్గాల సమస్యలపై క్యాబినెట్‌లో చర్చించి, త్వరలోనే విధివిధానాలు ఖరారు చేయనున్నట్లు పేర్కొన్నారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్‌పోచంపల్లిలో చేనేత సదస్సులో మంత్రి తుమ్మల పాల్గొన్నారు.

ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో రూ.8.50 కోట్లతో నిర్మించనున్న అథ్లెటిక్ సింథటిక్ ట్రాక్ పనులకు, రూ.50లక్షలతో నిర్మిస్తున్న టేబుల్ టెన్నిస్ ఇండోర్ హాల్ భవన పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం ఉన్నా, ఎన్ని అవాంతరాలు ఎదురైనా రైతులు, నేతన్నల సంక్షేమాన్ని విస్మరించేది లేదని చెప్పారు.



# మళ్లీ సీడబ్ల్యూసీకి 'పాలమూరు' డీపీఆర్

## అధికారులకు మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆదేశం

**హైదరాబాద్, మే 2 (అక్షరం న్యూస్)**

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం డీపీఆర్‌ను కేంద్ర జలవనరుల సంఘం(సీడబ్ల్యూసీ)కు మళ్లీ పంపాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మైనర్ ఇరిగేషన్‌లో మిగిలిన 45 టీఎంసీలు, బచావత్ ట్రైబ్యునల్ వెసులుబాటులో దక్కిన 45 టీఎంసీలు కలిపి 90 టీఎంసీలతో డీపీఆర్‌ను ఈనెల 6 లేదా 7వ తేదీన దాఖలు చేయాలని భావిస్తోంది. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జలసౌధలో నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో శుక్రవారం వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం అనుమతులపై ఆరా తీశారు.



# ఏపీ ప్రగతికి, వికసిత్ భారత్‌కు అమరావతి చిహ్నం

**అమరావతి, మే 2 (అక్షరం న్యూస్)**

అమరావతి ఒక నగరం కాదు.. ఒక శక్తి అని అన్నారు%ొ%రూ.49 వేల విలువైన రాజధాని నిర్మాణాలు శంకుస్థాపన అనంతరం ఆయన తన ప్రసంగాన్ని తెలుగులో ప్రారంభించారు. రాజధాని కోసం వేలాది ఏకరాలు ఇచ్చిన రైతుల త్యాగం మరువలేనదని అన్నారు. అమరావతి స్వప్నం సాకారమవుతున్నట్లు కనిపిస్తోందన్నారు. చారిత్రక పరంపర, ప్రగతి రెండూ కలిపి పయనిస్తున్నట్లు ఉందన్నారు.. ఒక కొత్త అమరావతి, కొత్త ఆంధ్రప్రదేశ్ ను చూడబోతున్నామని మోదీ పేర్కొన్నారు. దుర్గాభవానీ కొలువైన ఈ భూమిలో మిమ్మల్ని కలవడం ఆనందంగా ఉందని అంటూ బౌద్ధ వారసత్వం, ప్రగతి కలగలిపిన ప్రాంతం ఇదని ప్రశంసించారు.

ఇప్పుడు తాను ఈ పుణ్యభూమిపై నిలబడి ఉన్నారనని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌ను అధునాతన ప్రదేశ్‌గా మార్చే శక్తి అమరావతికి ఉందన్నారు. ఇవి శంకుస్థాపనలు కాదు.. ఏపీ ప్రగతికి, వికసిత్ భారత్‌కు నిదర్శనమని పేర్కొన్నారు.

స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణానికి ఇది శుభ సంకేతమన్నారు. రికార్డు స్పీడ్‌లో అమరావతి నిర్మాణాలు కొనసాగేందుకు కేంద్రం సహకరిస్తుందని తెలిపారు. ఎపిలోని ప్రతి ఒక్కరి కలలను అమరావతి సాకారం చేస్తుందన్నారు ప్రధాని.

చంద్రబాబుని చూసి నేర్చుకున్నా..



# మూడేళ్లల్లో రాజధానిని పూర్తి చేస్తాం.. సీఎం చంద్రబాబు

అమరావతి చరిత్రలో మోదీ ఉంటారు

వరల్డ్ క్లాస్ రాజధానిగా తీర్చిదిద్దుతాం

మూడేండ్ల తర్వాత మళ్లీ మోదీతోనే ప్రారంభం

పునఃప్రారంభ సభలో సీఎం చంద్రబాబు



# ఫోన్‌ట్యాపింగ్ కేసులో ప్రభాకర్‌రావుకు ఎదురుదెబ్బ

## ముందస్తు బెయిల్ పిటిషన్‌ను కొట్టివేసిన హైకోర్టు

**హైదరాబాద్, మే 2 (అక్షరం న్యూస్)**

ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడు, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావుకు హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ముందస్తు బెయిల్ ఇవ్వడానికి నిరాకరించింది. పరారీలో ఉన్న వ్యక్తిని అరెస్టు చేయవద్దని ఆదేశాలు ఇవ్వలేమని స్పష్టం చేసింది.తనను అక్రమంగా ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇరికించారని, అరెస్టు చేయకుండా ముందస్తు బెయిల్ ఉత్తర్వులు జారీ చేయాలంటూ ప్రభాకర్‌రావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ జే శ్రీనివాసరావు ధర్మాసనం విచారణ చేపట్టింది. ఇరుపక్షాల వాదనలు విన్న? ధర్మాసనం.. ముందస్తు బెయిల్ పిటిషన్‌ను కొట్టేస్తున్నట్లు ప్రకటించింది.



# గవర్నర్ ను కలిసిన టీ కాంగ్రెస్ బీసీ నేతలు

**హైదరాబాద్, మే 2 (అక్షరం న్యూస్)**

రాబోయే జనాభా లెక్కలతో పాటే కులగణన నిర్వహించేందుకు సిద్ధమని కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రకటనతో 'క్యాస్ట్ సెన్సస్ పాలిటిక్స్' హీటెక్కుతున్నాయి. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉద్దేశించి తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన బిల్లుకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలిపి దానిని రాష్ట్రపతికి పంపడంపై తెలంగాణ కాంగ్రెస్ బీసీ నేతలు ఇవాళ గవర్నర్ ను కలిసి ధన్యవాదాలు తెలిపారు. రాజ్ భవన్ కు వెళ్లిన కాంగ్రెస్ నేతలు గవర్నర్ ను కలిసి ధన్యవాదాలు తెలిపారు.

ఈసందర్భంగా మీడియాతో మాట్లాడిన మంత్రి పొన్నం ప్రభాకర్.. దేశవ్యాప్తంగా కులగణన జరపాలని కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని బలహీన వర్గాలకు చెందిన వారందరం స్వాగతిస్తున్నామని చెప్పారు. కులగణన తెలంగాణ దేశానికి రోల్ మోడల్ గా నిలిచిందని, కులగణనను గతంలో విమర్శించిన వారే ఇప్పుడు ఆదర్శంగా తీసుకున్నారన్నారు. రాహుల్ గాంధీ పోరాట ఫలితమే కేంద్ర కేబినెట్ నిర్ణయమని రాహుల్ గాంధీ నినాదం ఇప్పుడు ఆచరణలోకి వచ్చిందన్నారు. రేవంత్ పాలనలో కులగణన జరగడంతో కేంద్రం దిగి వచ్చిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేసిన కులగణనను కేంద్ర ప్రభుత్వం ఆదర్శంగా తీసుకుంటే బీజేపీ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారని అలాంటి వారిని పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు.



# కులగణను కేంద్ర ప్రభుత్వం ఫాలో కావాలి

## సీడబ్ల్యూసీ

**హైదరాబాద్, మే 2 (అక్షరం న్యూస్)**

తెలంగాణ ప్రభుత్వం చేసిన కుల గణనను కేంద్ర ప్రభుత్వం కూడా ఫాలో కావాలని సీడబ్ల్యూసీ సూచించింది. ఈ నేపథ్యంలోనే పెహల్గాం ఉగ్రదాడి బాధిత కుటుంబాలకు పరిహారం మాత్రమే కాకుండా దీర్ఘకాలిక పునరావాసం కల్పించాలని డిమాండ్ చేసింది.

ఢిల్లీలో అత్యవసరంగా సమావేశమైన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తెలంగాణ ప్రభుత్వం చేసిన కులగణనను అభినందించింది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తన ప్రభుత్వం చేసిన కులగణన గురించి సమావేశంలో ప్రజెంటేషన్ ఇవ్వగా సీడబ్ల్యూసీ హర్షం వ్యక్తం చేసింది . తెలంగాణ ప్రభుత్వం అత్యంత సమర్థవంతంగా పూర్తి వివరాలతో కులగణనను నిర్వహించిందని, కేంద్ర ప్రభుత్వం కూడా తెలంగాణ మోడల్‌ని ఫాలో కావాలని సూచించింది. పౌర సమాజం సామాజిక కార్యకర్తలు వివిధ సామాజిక వర్గాల లీడర్లను ప్రక్రియలో భాగస్వాములు చేశారని, అధికారులతో అంతర్గత కసరత్తు కాకుండా బహిరంగంగా ప్రజల



# మూడేళ్లల్లో రాజధానిని పూర్తి చేస్తాం.. సీఎం చంద్రబాబు

వెలగపూడి : ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఈరోజు శాశ్వతంగా నిలిచిపోతుందని సీఎం చంద్రబాబు అన్నారు. అమరావతి రాజధాని నిర్మాణ పనుల పునఃప్రారంభోత్సవ సభలో కీలక వ్యాఖ్యలు చేశారు. గతంలో ప్రధాని మోదీ చేతుల మీదుగా అమరావతి పనులకు శంకుస్థాపన జరిగిందని, దురదృష్టవశాత్తు ఐదేళ్లుగా ఈ పనులు నిలిచిపోయాయని గుర్తుచేశారు. ఇప్పుడు మళ్లీ ప్రధాని మోదీ చేతుల మీదుగానే ఆ పనులు పునఃప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. రాబోయే మూడేళ్లల్లో రాజధాని నిర్మాణం పూర్తవుతుందని, మళ్లీ మోదీనే వచ్చి రాజధాని ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు.

మోదీ వెంటే ఉంటాం..

గతంలో తాను ప్రధాని మోదీని కలిసినప్పుడు ఆయన ఎంతో ఆహ్లాదంగా ఉండేవారని, కానీ ఇటీవల కలిసినప్పుడు మాత్రం చాలా గంభీరంగా కనిపించారని ముఖ్యమంత్రి తెలిపారు. పహల్గామ్‌లో అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారన్న బాధ ఆయనలో స్పష్టంగా కనిపించిందని అన్నారు. ఉగ్రవాదంపై పోరులో కేంద్ర ప్రభుత్వం తీసుకునే ప్రతి చర్యకు తమ ప్రభుత్వం సంపూర్ణ మద్దతు ఇస్తుందని చంద్రబాబు స్పష్టం చేశారు. "మోదీ జీ, మేమంతా మీ వెంటే ఉన్నాం. వందేమాతరం, భారత్ మాతాకీ జై" అంటూ తాము ప్రధాని వెంటే నిలుస్తామని ప్రతిజ్ఞ చేస్తున్నట్లు ప్రకటించారు. సరైన సమయంలో సరైన నేత దేశాన్ని పాలిస్తున్నారని చంద్రబాబు ప్రధాని మోదీని ఉద్దేశించి అన్నారు. ప్రపంచవ్యాప్తంగా మోదీ నాయకత్వాన్ని ఆమోదిస్తున్నారని కొనియాడారు. నరేంద్ర మోదీ ప్రధాని అయ్యేనాటికి భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో పదో స్థానంలో ఉందని, ఇప్పుడు ఐదో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని గుర్తుచేశారు. త్వరలోనే భారత ఆర్థిక వ్యవస్థ మూడో స్థానానికి చేరుకోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. 2047 నాటికి భారత్ ప్రపంచంలోనే అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

అభివృద్ధితోపాటు.. పేదరిక నిర్మూలన..

ఒకవైపు అభివృద్ధి, మరోవైపు పేదరిక నిర్మూలనకు ప్రధాని మోదీ నిరంతరం కృషి చేస్తున్నారని ముఖ్యమంత్రి ప్రశంసించారు. దేశాభివృద్ధే లక్ష్యంగా ఆయన శ్రమిస్తున్నారని అన్నారు. ఇటీవల కులగణన చేయాలని మోదీ నిర్ణయం తీసుకున్నారని, ఇది కేంద్రం తీసుకున్న గొప్ప నిర్ణయమని చంద్రబాబు వ్యాఖ్యానించారు. అమరావతి పునఃప్రారంభంతో రాష్ట్ర అభివృద్ధి కొత్త పుంతలు తొక్కుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు

# పాకిస్తాన్‌తో ఉద్రిక్తతల మధ్య, భారతదేశానికి అమెరికా భారీగా సైనిక సహాయం..!

ఇంతలో, పాకిస్తాన్ ఎల్‌ఓసి దగ్గర పెద్ద ఎత్తున సైనిక విన్యాసాలు నిర్వహించింది. ఈ సమయంలో అమెరికా నుండి సైనిక హార్డ్‌వేర్ సరఫరాకు అనుమతి పొందడం హాట్‌టాపిక్‌గా మారింది. ఇండో-పసిఫిక్ మారిటైమ్ డొమైన్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్ ఫ్రేమ్‌వర్క్ కింద భారతదేశం-అమెరికా సహకారంతో 'ఫారిన్ మిలిటరీ సేల్స్' మార్గం ద్వారా సరఫరాలను ప్రతిపాదించారు.

'ఇండో-పసిఫిక్ మారిటైమ్ డొమైన్ అవేర్‌నెస్ సంబంధిత పరికరాలను భారతదేశానికి 131 మిలియన్ డాలర్ల అంచనా వ్యయంతో విదేశీ సైనిక అమ్మకానికి ఆమోదించాలని విదేశాంగ శాఖ నిర్ణయం తీసుకుంది' అని అమెరికా రీడౌట్ తెలిపింది. సి-విజన్ డాక్యుమెంటేషన్, లాజిస్టిక్స్ ఇతర సంబంధిత అంశాలతో పాటు, "సి-విజన్ సాఫ్ట్‌వేర్," "రిమోట్ సాఫ్ట్‌వేర్" కొనుగోలుకు భారతదేశం యాక్సెస్ కోరిందని ప్రకటనలో పేర్కొంది.

ప్రతిపాదిత సామాగ్రిపై భారత అధికారుల నుంచి ఎలాంటి ప్రకటన వెలువడలేదు. భారతదేశానికి సరఫరా చేసిన సైనిక పరికరాల అంచనా ధర 131 మిలియన్ డాలర్లు అని అమెరికా రీడౌట్ తెలిపింది. ఆ ప్రకటన ప్రకారం, ఈ ప్రతిపాదిత అమ్మకం అమెరికా విదేశాంగ విధానం, జాతీయ భద్రతా లక్ష్యాలకు మద్దతు ఇస్తుంది ఎందుకంటే ఇది అమెరికా-భారతదేశం వ్యూహాత్మక సంబంధాన్ని బలోపేతం చేయడానికి, ఇండో-పసిఫిక్, దక్షిణాసియా ప్రాంతాలలో రాజకీయ స్థిరత్వం, శాంతి %-% ఆర్థిక పురోగతికి ముఖ్యమైన శక్తిగా మిగిలి ఉన్న ప్రధాన రక్షణ భాగస్వామితో భద్రతను మెరుగుపరచడంలో సహాయపడుతుంది.' అని అమెరికా పేర్కొంది.

ప్రతిపాదిత అమ్మకం భారతదేశం తన సముద్ర డొమైన్ అవగాహన, విశ్లేషణాత్మక సామర్థ్యాలు, వ్యూహాత్మక వైఖరిని బలోపేతం చేయడం ద్వారా ప్రస్తుత, భవిష్యత్తు ముప్పులను పరిష్కరించే సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుందని అమెరికా తెలిపింది. ఈ వస్తువులు, సేవలను తన సాయుధ దళాలలో చేర్చడంలో భారతదేశానికి ఎటువంటి ఇబ్బంది ఉండదని ఆ ప్రకటన పేర్కొంది.

# మూడు సంస్థల ముష్కర దాడే



## పహల్గాం ఘటన వెనుక లష్కరేతో పాటు పాక్ ఆర్మీ, ఐఎసఐ హస్తం ప్రాథమిక దర్యాప్తులో తేల్చిన ఎన్ఐఏ!

న్యూఢిల్లీ, మే 2: పహల్గాం ఉగ్రదాడి ఘటనపై దర్యాప్తు చేపట్టిన జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ).. లష్కరే తాయిబా ఉగ్రవాద సంస్థతోపాటు పాక్ ఆర్మీ, ఆ దేశ నిఘా సంస్థ ఐఎసఐల హస్తం ఉన్నట్టుగా తేల్చింది. పాక్ ఆర్మీ, ఐఎసఐల ఆదేశాల మేరకే.. లష్కరే తాయిబా సంస్థ ప్రధాన కార్యాలయంలోనే ఈ దాడికి ప్రణాళిక రచించినట్టు అంచనా వేసింది. ఎన్ఐఏ ప్రాథమిక దర్యాప్తు నివేదికలో ఈ వివరాలను పొందుపర్చినట్టు తెలిసింది. రక్షణ శాఖ వర్గాలను ఉటంకిస్తూ జాతీయ ఆంగ్ల మీడియా సంస్థలు ఈ వివరాలను వెల్లడించాయి. ఈ కేసు దర్యాప్తులో భాగంగా.. ఉగ్రవాదులకు స్థానికంగా సహకారం అందించిన పలువురిని ఎన్ఐఏ అదుపులోకి తీసుకుని ప్రశ్నించింది. ఈ క్రమంలోనే పహల్గాం ఉగ్రదాడిలో కీలకంగా వ్యవహరించిన ఇద్దరు పాకిస్థాన్ ఉగ్రవాదులు హష్మి మూసా (అలియాస్ సులేమాన్), అలీభాయ్ (అలియాస్ తల్హా భాయ్).. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద నేతలతో సంప్రదింపులు జరిపినట్టుగా గుర్తించింది.

ఘటనా స్థలం త్రీడీ మ్యాపింగ్..

ఉగ్రదాడి జరిగిన బైసరన్ ప్రాంతంలో అత్యాధునిక సాంకేతికత ఆధారంగా ఎన్ఐఏ పరిశీలన జరిపింది. మొత్తంగా 40 తూటా కాట్రిడ్జ్‌లను గుర్తించి, ఫోరెన్సిక్ రసాయన విశ్లేషణకు పంపింది. లైడార్ పరిజ్ఞానం, డ్రోన్ల వీడియోలు, శాటిలైట్ చిత్రాల సాయంతో ఘటనా స్థలం మొత్తాన్ని త్రీడీ మ్యాపింగ్ చేసి.. ఉగ్రవాదులు రాక, దాడి, తిరిగి పారిపోయిన అంశాలపై ఆధారాలను సిద్ధం చేసింది. అదే సమయంలో ఘటనకు ముందు, తర్వాత బైసరన్, పరిసర ప్రాంతాల్లో శాటిలైట్ ఫోన్ల వినియోగం వివరాలను సేకరించింది. మొత్తం మూడు శాటిలైట్ ఫోన్లు వినియోగించినట్టు గుర్తించగా, ఇప్పటివరకు అందులో రెండింటి సిగ్నళ్లను గుర్తించి, విశ్లేషించింది. పహల్గాం ఘటనకు సంబంధించి ఎన్ఐఏ, ఇతర భద్రతా సంస్థలు కలిసి కుప్వారా, పుల్వామా, సపోర్, అనంత్‌నాగ్, బారాముల్లా తదితర జిలాల్లో విస్తృతంగా తనిఖీలు చేసి, 2,800 మందికిపైగా ప్రశ్నించినట్టు తెలిసింది. ఇందులో 150 మంది అనుమానితులను అదుపులోకి తీసుకుని లోతుగా విచారిస్తున్నట్టు సమాచారం. మరోవైపు దాడి చేసి పారిపోయిన ఉగ్రవాదుల కోసం వేట కొనసాగుతోంది. వారు దట్టమైన అడవుల్లో దాక్కున్నారని భద్రతా బలగాలు తెలిపాయి.

రెండు నెలలకు సరిపడా.. ఆహారం నిల్వ చేసుకోండి

పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే) ప్రజలు రెండు నెలలకు సరిపడా ఆహార పదార్థాలను నిల్వ చేసుకోవాలని అక్కడి ప్రభుత్వం సూచించింది. 'పహల్గాం' నేపథ్యంలో భారత్ ఏ క్షణమైనా దాడికి దిగవచ్చనే ఆందోళనతో ఈ పిలుపునిచ్చింది. పీఓకే ప్రధాని చౌదరి అన్వరుల్ హాక్ శుక్రవారం స్థానిక అసెంబ్లీలో ఈ విషయాన్ని వెల్లడించినట్టు అరబ్ న్యూస్ వార్తాసంస్థ తెలిపింది. ముఖ్యంగా నియంత్రణ రేఖ (ఎల్వోసీ) వెంట ఉన్న 13 నియోజకవర్గాల ప్రజలకు ఇప్పటికే ఈ సూచన చేసినట్టుగా అన్వరుల్ చెప్పారని.. ఆహారం, మందులు, ఇతర అవసరాల కోసం వంద కోట్ల పాక్ రూపాయలతో అత్యవసర నిధిని ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారని వెల్లడించింది.

# ఆసుపత్రి నిర్మాణంలో ఇన్ని ఉల్లంఘనలా..? వివరణ కోరిన హైడ్రా కమిషనర్

హైదరావాద్ :ఒక భవనం నిర్మాణంలో ఇన్ని ఉల్లంఘనలా..? ఆసుపత్రి అంటే మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సింది పోయి.. ఎక్కడికక్కడ నిబంధనలను ఉల్లంఘిస్తే ఎలా అంటూ హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ %జ% ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని డాక్టర్ శంకర్స్ ఆసుపత్రి నిర్మాణంలో నిబంధనల ఉల్లఘనలు జరిగాయని స్థానికులు ప్రజావాణిలో ఫిర్యాదు చేయగా.. హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. .



రహదారులను ఆక్రమించి.. 4 అంతస్తుల భవన నిర్మాణానికి అనుమతులు తీసుకుని%ొ% సెల్లార్‌తో పాటు.. 6 అంతస్తులను ఎలా నిర్మిస్తారని ఆసుపత్రి భవన యజమాని డా. శంకర్‌ని హైడ్రా కమిషనర్ ప్రశ్నించారు. అనుమతులన్నిటినీ పరిశీలించి.. చర్యలు తీసుకోవాలని అదికారులను ఆదేశించారు.

ఒకవైపు 10 అడుగుల దారి.. మరోవైపు 15 అడుగుల దారి ఉన్నచోట ఇన్ని అంతస్తులు ఎలా నిర్మిస్తారని.. అందుకు అనుమతులు చూపించాలని భవన యజమానిని కోరారు. నివాస ప్రాంతాల మధ్య ఇరుకు రహదారుల్లో దీనిని నిర్మించారని.. భవిష్యత్తులో ఏమైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని సంబంధిత అధికారులను అడిగారు. ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ లేకుండా ఆస్పత్రికి ఎలా లైసెన్స్ మంజూరు చేశారని అధికారులను నిలదీశారు. దీనిపై పూర్తి వివరాలతో నివేదిక సమర్పించాలని జీహెచ్ ఎంసీ సికింద్రాబాద్ జోనల్ చీఫ్ ప్లానర్ శ్రీనివాస్‌ను కోరారు. హైడ్రా ఫైర్ విభాగం అడిషనల్ డైరెక్టర్ పాపయ్యగారు, డీఎఫ్‌వో యజ్ఞ నారాయణతో పాటు పలువురు హైడ్రా అధికారులు కమిషనర్ వెంట ఉన్నారు.

# మళ్లీ సీడబ్ల్యూసీకి 'పాలమూరు' డీపీఆర్

ఇందుకు స్పందించిన అధికారులు మైనర్ ఇరిగేషన్‌లో 45 టీఎంసీలు ఏ విధంగా మిగిలాయనే దానిపై లెక్కలు సక్రమంగా లేవని, పోలవరం ప్రాజెక్టు వల్ల దక్కిన 45 టీఎంసీలపై ఉమ్మడి ఏపీకే అధికారాలు ఉన్నాయని, ట్రైబ్యునల్ తేల్చేదాకా ఈ నీటిపై ఏ రాష్ట్రానికి అధికారాలు రావని సీడబ్ల్యూసీ డీపీఆర్‌ను వెనక్కి పంపిందని తెలిపారు. సీడబ్ల్యూసీ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకొని మైనర్ ఇరిగేషన్‌లో 45 టీఎంసీల నీటిపొదుపుపై శాస్త్రీయంగా లెక్కలు తీశామని చెప్పారు. పోలవరం ప్రాజెక్టును ఏపీ అవసరాల కోసం కడుతున్నందున.. సాగర్ ఎగువన తెలంగాణ మాత్రమే ఉందని, ఈ లెక్కన 45 టీఎంసీలపై పూర్తి అధికారం తెలంగాణకే ఉందని అధికారులు వెల్లడించారు. దాంతో 90 టీఎంసీలతో డీపీఆర్‌ను దాఖలు చేసి, అనుమతులు సాధించాలని మంత్రి ఆదేశించారు.


## ఏపీ ప్రగతికి, వికసిత్ భారత్‌కు అమరావతి చిహ్నం

నేను గుజరాత్ సీఎంగా ఉండగా, నాడు చంద్రబాబు ఆంధ్రప్రదేశ్ సీఎంగా ఉన్నారు. టెక్నాలజీ, ఐటీ విషయంలో నాడు చంద్రబాబు రు చూపించిన చొరవ దగ్గరుండి తెలుసుకునే వాడిని. అప్పుడు తెలుసుకున్న విషయాలు ఈ రోజు మీ ముందు నేను చేయగలుగుతున్నాను అని మోదీ ప్రస్తావించారు. నా అనుభవంతో చెప్తున్నా, ఈ దేశంలో పెద్ద పెద్ద ప్రాజెక్ట్ లు చేయలన్నా, వేగంగా చేయలన్నా, క్వాలిటీతో చేయలన్నా చంద్రబాబుని మించి వారు లేరని ప్రశంసించారు మోదీ..

# అరబ్ దేశాలు మెచ్చిన మన మ్యాంగో..

## మంత్రి తుమ్మల సొంతంగా పండించిన మామిడి కి యమ గిరాకీ





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మారుమూల గ్రామం నుండి మామిడికాయలు గల్ఫ్ దేశాలకు ఎగుమతులు జరుగుతున్నాయి ,ఈ మామిడి తోట ఎవరిదో అనుకొంటున్నారా? మరి ఎవరిదో కాదు సాక్షాత్తు మన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల. నాగేశ్వరరావుది , ఈ మామిడి కాయల కోసం అరబ్ దేశాల వారు ఆసక్తి చూపుతున్నారంటే వీటి ప్రత్యేకత ఏంటో చూడండి, నూతన యాజమాన్య పద్ధతుల్లో సాగు చేస్తే అధిక దిగుబడులే కాక నాణ్యమైన కాయలు కాసి అవి ఇంటర్నేషనల్ మార్కెట్ లో మంచి ధరకు అమ్ముడవుతాయని వ్యవసాయ శాస్త్రవేత్తలు అంటున్నారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం లింగాలపల్లి లోని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తన మామిడి వ్యవసాయ క్షేత్రంలో ఐదు ఎకరాల్లో బంగినపల్లి, సువర్ణరేఖ, హిమాం పసంద్,అల్ఫోన్సో, కేసర్, కొత్తపల్లి కొబ్బరి తోతాపురి,వైట్ గులాబ్ , హిమాయుద్దీన్, మాల్వా వంటి 15 రకాల మామిడి మొక్కలు వేసి హైడెన్సిటీ (అధిక సాంద్రత)యాజమాన్య పద్ధతి ద్వారా తోటను పెంచి నాణ్యమైన మామిడి పండించారు. ఇంటర్నేషనల్ మార్కెట్ లో మంచి ధర వచ్చే స్థాయిలో దిగుబడి వచ్చిందని వ్యవసాయ శాస్త్రవేత్తలు అంటున్నారు.మారిన వాతావరణ పరిస్థితుల దృష్ట్యా సాంప్రదాయ పద్ధతుల్లో వ్యవసాయం చేస్తే దిగుబడిలో వ్యత్యాసాలు వచ్చి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, మారుతున్న వాతావరణానికి అనుగుణంగా నూతన వ్యవసాయ పద్ధతులు అవలంబించి సాగు చేసినట్లయితే అత్యధిక లాభాలు గడించి రైతుకు మేలు చేకూరుతుందని వ్యవసాయ శాస్త్రవేత్త విజయ కృష్ణ అంటున్నారు.

సాంప్రదాయ పద్ధతుల్లో మామిడి మొక్కలు వేయాలంటే మొక్కకి మొక్కకి 8ఐ 8 మీటర్ల దూరంలో మొక్కలు వేయాలని ఇలా ఎకరాకు 63 మొక్కలు మాత్రమే వేయాల్సి ఉంటుందని,కానీ మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా హైడెన్సిటీ ప్లాంటేషన్ పద్ధతి ద్వారా వేసినట్లయితే 55 మీటర్ల దూరంతో ఎకరాకు 160 మొక్కలు వరకూ వేసుకునే వెసులుబాటు ఉంటుందని,కాయలకు పిందె దశ లోనే పేపర్ కవరింగ్ ద్వారా చేసినట్లయితే నాణ్యమైన కాయలు కాస్తాయని , వీటి ధర సాధారణ సాగులో పండించిన పంటకంటే రెట్టింపు దిగుబడే రావటమే కాకుండా ధర కూడా రెండింతలు మార్కెట్ ధర ఉంటుందని, ఒక్కో టన్నుకు అదనంగా 30 వేల రూపాయలు ఆదాయం వస్తుందంటున్నారు.

హైదరాబాద్ కు చెందిన ఓ ఇంటర్నేషనల్ ఫ్రూట్ ఎక్సపోర్టు కంపెనీ ప్రతినిది గని మామిడి కాయ దిగుబడి,నాణ్యత పరిశీలించి సేంద్రియ పోషకాలు ఇస్తూ, పేపర్ కవరింగ్ లో సాగుచేసిన ఇలాంటి కాయలకు కెనడా,కువైట్, ఇరాక్, ఖతార్, సౌదీ దేశాలలో మంచి డిమాండ్ ఉందని, సరైన పద్ధతుల్లో కాయలు పండిస్తే ఎయిర్ కార్గో ద్వారా ఇంటర్నేషనల్ మార్కెట్ కు పంపడానికి ఎన్నో ఫ్రూట్ ఎక్సపోర్టు కంపెనీలు హైదరాబాద్ లోనే సిద్ధంగా ఉన్నాయని ఎక్స్పోర్ట్ ప్రతినిధి గని అంటున్నారు.

ఇంటర్నేషనల్ మార్కెట్ రేటు కూడా టన్నుకు డెబ్బై వేలు వరకు ఉంటుందని,వ్యవసాయ శాఖ,ఉద్యానవన శాఖ వీటిపై దృష్టి పెట్టి రైతులకు నూతన సాగు పద్ధతులు తెలియజేస్తే రైతులు నూతన వ్యవసాయ పద్ధతుల ద్వారా సాగు చేసి అధిక లాభాలు గడిస్తారని రూట్ గని అంటున్నారు.

# హరిరామ్‌ను కస్టడీకి తీసుకున్న ఏసీబీ

%హైదరాబాద్: కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు అవకతవకల కేసు లో చంచల్ గూడ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న ఈఎన్స భూక్య హరిరామ్ ను ఏసీబీ అధికారులు ఐదు రోజుల (5 %ఋఎం%) కస్టడీ (%జబర్శీసఎ%)కి తీసుకున్నారు. ఈ నెల 6వ తేదీ వరకు హరి రామ్‌ను ఏసీబీ అధికారులు విచారించనున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో హరి రామ్ కీలకంగా వ్యవహరించారు. ఆయనను రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే విధుల నుంచి సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే.కాలేశ్వరం ప్రాజెక్టు ఇంజినీరింగ్ చీఫ్ ఈఎన్సీ హరి రామ్ ఇంట్లో ఏసీబీ సోదాలు ముగిసిన అనంతరం ఆయనను పోలీసులు జడ్జి ముందు ప్రవేశపెట్టారు. విచారణ జరిపిన న్యాయమూర్తి 14 రోజులు రిమాండ్ విధించారు. దీంతో ఆయనను చంచల్ గూడ జైలుకు తరలించారు. సుమారు రూ. 200 కోట్లకుపైగా అక్రమ ఆస్తులు కలిగి ఉన్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. హరి రామ్ ఇంటితోపాటు ఏకకాలంలో బంధువుల ఇళ్లల్లోనూ ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఏక కాలంలో 14 ప్రదేశాల్లో సోదాలు నిర్వహించారు. గజ్వేల్‌లో భారీగా అక్రమాస్తులను అధికారులు గుర్తించారు. మార్కుర్‌లో 28 ఎకరాల భూమి, కొండాపూర్ షేక్స్‌పేట్, శ్రీనగర్, మాదాపూర్ ప్రాంతాల్లో ఖరీదైన ఫ్లాట్లను ఏసీబీ అధికారులు గుర్తించారు. పటాన్ చెరువులో 20 గుంటల భూమి, ఆరెకరాల మామిడి తోట, ఫామ్ హౌస్‌ను గుర్తించారు.కాళేశ్వరం ప్రాజెక్టు ఈఎన్సీ(ఇంజనీర్ ఇన్ చీఫ్) భూక్యా హరిరామ్ ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో అరెస్టు అయిన విషయం తెలిసిందే. కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ల మార్పు వ్యవహారంలో భారీ స్థాయిలో అవినీతి జరిగిందని, ఇందులో హరిరామ్ కీలకపాత్ర షోషించారనే ఆరోపణలు చాలాకాలంగా ఉన్నాయి. మరోపక్క, కాళేశ్వరం ప్రాజెక్టుపై జాతీయ ఆనకట్టల భద్రత సంస్థ (ఎన్‌డీఎస్ఏ) నివేదిక ఇటీవల వెలువడింది. ఈ నేపథ్యంలో హరిరామ్ ఇల్లు, జలసౌధ కార్యాలయం, హరిరామ్ బంధువులు, స్నేహితులకు సంబంధించిన ఇళ్లు సహా 14 ప్రాంతాల్లో ఏసీబీ బృందాలు తనిఖీలు నిర్వహించాయి. ఈ సోదాల్లో ఏసీబీ అధికారులు కళ్లుచెదిరే ఆస్తులను గుర్తించారు. ఏసీబీ ప్రకటన ప్రకారం.. హరిరామ్‌కు మాజీ సీఎం కేసీఆర్ ఫామ్‌హౌస్ ఉన్న మర్కూక్ మండలంలోనే 28 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. అలాగే, ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో వాణిజ్య స్థలం ఉంది. అంతేకాక, హైదరాబాద్‌లోని షేక్‌పేట్, కొండాపూర్‌లో విల్లాలు, మాదాపూర్, శ్రీనగర్‌కాలనీ, నార్సింగ్‌లో ఫ్లాట్లు ఉన్నాయి. పటాన్‌చెరులో 20 గుంటల భూమి, శ్రీనగర్ కాలనీలో రెండు ఇండిపెండెంట్ ఇళ్లు కూడా ఉన్నాయి.

# పెండింగ్‌లో ఉన్న జీ.వో 76 పట్టాలను వెంటనే అర్హులకు అందజేయాలి.

**గ్రామసభల్లో పేర్లు చదివిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులందరికీ కేటాయించాలి.**
**రేషన్ కార్డుల జారీలో జాప్యం లేకుండా చూడాలి.**
**వీధి కుక్కలు, కోతుల సమస్యలు తక్షణం పరిష్కరించాలి.**
**వేసవి కాలం దృష్ట్యా పారిశుధ్య కార్మికుల పనివేళల్లో మార్పులు చేయాలి.**
**పెండిరగ్‌లో ఉన్న పారిశుధ్య, ట్రాలీ డ్కెవర్ల జీతాలను వెంటనే విడుదల చేయాలి.**
**అభివృద్ధి పేరుట మున్సిపాలిటీ జరుగుతున్న జాప్యంపై తగు చర్యలు తీసుకోవాలి..**
**మున్సిపల్ కమిషనర్, కొత్తగూడెం తాహశీల్దార్ల కు వినతిపత్రాలు ఇచ్చిన బిఆర్ఎస్ మాజీ కౌన్సిలర్లు మున్సిపల్ మాజీ చ్కెర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి.**



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / మే 2 / అక్షరం న్యూస్ – : జీవో నెం.76ద్వారా దరఖాస్తు చేసుకున్న వారిలో కొంతమందికి పట్టాలు ఇవ్వడం జరిగిందని, ఎలక్షన్ కోడ్ మూలంగా పెండింగ్‌లో ఉన్న జీ.వో 76 పట్టాలను వెంటనే అర్హులకు అందజేయాలని, 36 వార్డుల్లో నిర్వహించిన గ్రామసభల్లో పేర్లు చదివిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులందరికీ మొదటి విడతలోనే వచ్చే విధంగా చూడాలని, ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న రేషన్ కార్డుల జారీలో జాప్యం లేకుండా చూడాలని, వీధి కుక్కలు, కోతుల సమస్యలు తక్షణం పరిష్కరించాలని, వేసవి కాలం దృష్ట్యా పారిశుధ్య కార్మికుల పనివేళల్లో మార్పులు చేయడంతో పాటుగా పెండింగ్‌లో ఉన్న పారిశుధ్య, ట్రాలీ డ్కెవర్ల జీతాలను వెంటనే విడుదల చేయాలని, అభివృద్ధి పేరుట మున్సిపాలిటీ జరుగుతున్న జాప్యంపై తగు చర్యలు తీసుకోవాలని కొత్తగూడెం మున్సిపల్ మాజీ చ్కెర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి కోరారు. కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ సుజాత, కొత్తగూడెం తాహశీల్దార్ల పుల్లయ్యకు కాపు సీతాలక్ష్మి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ మాజీ కౌన్సిలర్లు శుక్రవారం వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కొత్తగూడెం మున్సిపాలిటీకి డీఎంఎఫ్ నిధుల కింద మంజూరైన కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి అన్ని వార్డుల్లో శంకుస్థాపనలు సైతం పూర్తయ్యాయని, కానీ 2,6,35 వార్డుల్లో సింగరేణి అనుమతి తీసుకోకపోవడం మూలంగా కాంట్రాక్టర్లు పనులు ప్రారంభించలేదని, వెంటనే సింగరేణి అనుమతి తీసుకుని వాటిని త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. 1985 నుంచి 2023 వరకు ఇంటి నెంబర్లు కలిగి ఉన్నవారికి ఎల్ఆర్ఎస్ ఫీజు లేకుండా అధికారులు అనుమతులు ఇవ్వడం జరిగిందని, ఈ సమస్యను పరిశీలించి జీవో నెం.76, 373 ప్రకారం పట్టాలు పొందిన వారికి ఎస్ఆర్ఎస్ ఫీజు లేకుండా అనుమతులు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. వార్డుల్లో ఏర్పాటు చేసిన గ్రామసభల్లో ఎంపిక చేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులందరికీ ఇండ్లు కేటాయించాలని తెలిపారు. కొత్తగూడెం మున్నిపార్టీ పరిధిలో విపరీతంగా వీధికుక్కలు, కోతలు సమస్య ఉందని, వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని, పెరుగుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో పెట్టుకుని పారిశుధ్య కార్మికులకు వడబ్బుకు గురికాకుండా పనివేళల్లో మార్పులు చేయాలని, పారిశుధ్య కార్మికులకు, ట్రాలీ డ్కెవర్లకు పెండిరగ్ జీతాలను ఇచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కొత్తగూడెం మున్సిపాల్టీ పరిధిలో అంతిమ రథయాత్ర వాహనమును ఉచితంగా బాధితులకు పంపించాలని, రాజీవ్ పార్క్ నందు ల్కెటింగ్, ఓపెన్ జిమ్, త్రాగు నీరు, టాయిలెట్స్ సౌకర్యములు కల్పించాలన్నారు. సింగరేణి ప్రధాన ఆసుపత్రి సెంటర్ నందు వాటర్ ఫౌంటేన్ ఔట్ పైపు ల్కెన్ నిర్మాణ చేయించాలని, మధ్యలోనే నిలిచినపోయిన సింగరేణి ప్రధాన ఆసుపత్రి సెంటర్ నుండి 7 హిల్స్ ఎన్.టి.ఆర్. బొమ్మ వరకు రోడ్డుకు ఇరువైపుల రోడ్డు వెడల్పు పనులు త్వరగా పూర్తయ్యేలా చూడాలన్నారు. కొత్తగూడెం మున్సిపార్టీ పరిధిలో వార్డుకు రూ.లక్ష చొప్పున వాటర్ పైపు ల్కెన్ కొరకు బోర్లు వేయించుటకు గత కౌన్సిల్‌లో తీర్మాణం చేయడం జరిగిందని, వేసవి కాలం నీటి ఎద్దడి ఎక్కువగా ఉన్న కారణం చేశ వార్డుకు కేటాయించిన పనులను వెంటనే పూర్తి చేసే వార్డు ప్రజలకు నీటి సమస్యలు లేకుండా చూడాలన్నారు. రూ.2 కోట్ల రూపాయలతో రెండు వైకుంందామాలు నిర్మించడం జరిగింది, కనీసం ల్కెటింగ్, నీటి సౌకర్యములు లేకపోవడం, వెళ్ళేదారి సౌకర్యం కూడా లేకపోవడంతో నిరుపయోగంగా ఉన్నాయని, వైకుంఠరామాలకు పూర్తి సౌకర్యాలు కల్పించి ఉపయోగపడి విధంగా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల హామీల భాగంగా కాంగ్రెస్ పార్టీ చెప్పిన కళ్యాణలక్ష్మి తో తులం బంగారం ఇచ్చేలా చూడాలన్నారు. వీధి వ్యాపారుల కోసం ఏర్పాటు చేసిన స్ట్రీట్ వెండర్స్ జోన్ నుఅందుబాటులోకి తీసుకురావాలని, నిర్లక్ష్యం చేయకుండా అధికారులు త్వరితగతిన ఈ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ మాజీ వైస్ చ్కెర్మన్ వేల్పుల దామోదర్, మాజీ కౌన్సిలర్లు అంబుల వేణుగోపాల్, ప్రసాద్, రుక్మాంగదర్ బండారి తదితరులు పాల్గొన్నారు.

## పహల్గాం ఉగ్రవాద దాడి లోని మృతులకు భద్రాద్రి జిల్లా కోర్ట్ న్యాయమూర్తుల సంతాపం...

ఉగ్రవాదదాడి హేయమైన చర్య : జిల్లా జడ్జి వసంత్ పాటిల్.




భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / మే 2 / అక్షరం లీగల్ న్యూస్ – : కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ అధ్యక్షతన బార్ అసోసియేషన్ ల్కెబ్రరీ హాల్ లో ఏర్పాటు చేసిన నూతన న్యాయమూర్తుల పరిచయ కార్యక్రమంలో జిల్లా జడ్జి వసంత్ పాటిల్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తు పహల్గాం ఉగ్రవాద దాడిలో మృతులకు సంతాపం తెలిపారు. వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ రొండు నిమిషాలపాటు న్యాయమూర్తులు, న్యాయవాదులు మౌనం పాటించి ఉగ్రవాదుల చేతిలో అమరులైన మృతులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఉగ్రవాదుల దాడి హేయమైన చర్య అని ఉగ్రవాదుల చర్యలను తీవ్రంగా ఖండించారు. అనంతరం నూతనంగా భాధ్యతలు స్వీకరించిన న్యాయమూర్తులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి వసంత్ పాటిల్, మొదటి అదనపు జిల్లా జడ్జి యస్.సరిత, సినియర్ సివిల్ జడ్జి కే.కీరణ్ కూమార్, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ యం.రాజేందర్, జూనియర్ సివిల్ జడ్జి ఏ.సుచరిత, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి కే.సాయి శ్రీ, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి బి.రవి కూమార్, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు, కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ, ఉపాధ్యక్షులు జే.గోపి కృష్ణ, బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, సినియర్, జూనియర్, మహిళా న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణను దేశంలోనే గర్వించదగిన రాష్ట్రంగా చేసిన రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు ..

**పాలాభిషేకం కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, గింజల నర్సిరెడ్డి**



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 2 (అక్షరంన్యూస్)

తెలంగాణ రాష్ట్రంలో కులగణన సర్వే చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ను అమలు చేయాలని అసెంబ్లీలో తీర్మానంచేసి కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేసి దేశంలో స్వాతంత్రం వచ్చిన తర్వాత ఇంతవరకు ఏ నాయకుడు తీసుకొనటువంటి చారిత్రాత్మకమైన సంచలమైన నిర్ణయం తీసుకొని కాంగ్రెస్ పార్టీ ఎప్పటికైనా బీసీ ఎస్సీ ఎస్టీల పక్షపాతం వహిస్తుందని నిరూపించిన ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, భారత్ జోడో యాత్రలో దేశంలో కులగణన చేపట్టాలని ప్రత్యేక డిమాండ్ చేసిన బావి ప్రధాని రాహుల్ గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నట్లు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పేర్కొన్నారు.శుక్రవారం నాడు కామేపల్లి మండలం కొత్త లింగాలలోని మాజీ మంత్రి, రా%శీ%రెడ్డి వెంకటరెడ్డి విగ్రహం వద్ద రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య చిత్రపటాలకు కాంగ్రెస్ పార్టీ మండల బీసీ సెల్ అధ్యక్షులు చల్ల మల్లయ్య అధ్యక్షతన జరిగిన పాలాభిషేకంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, రాజకీయాలు పార్టీలకతీతంగా బీసీ నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేసిన అనంతరం మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చే 78 సంవత్సరాలు అయినప్పటికీ బీసీలను ఏ కేంద్ర ప్రభుత్వం గానీ, ఈ రాష్ట్ర ప్రభుత్వం గానీ గుర్తించలేదని, కేవలం తమ ఓటు బ్యాంకుకు మాత్రమే, తమ స్వార్థం కోసం వినియోగించుకున్నారని, కానీ భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ భారత్ జూడో యాత్రను కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు చేపట్టిన కార్యక్రమంలో దేశంలో బీసీల కులగణన చేపట్టాల్సిన అవసరం ఉందని, 60 శాతం పైగా ఉన్న బీసీలకు తక్షణమే న్యాయం చేయాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేయడంతో ఈరోజు కేంద్ర ప్రభుత్వం వణికిపోయింది. బీసీలను నిర్లక్ష్యం చేస్తే రాబోయే రోజులలో పుట్టగతులు ఉండవని అంతేకాకుండా మొదటిసారిగా కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో తెలంగాణ నుంచి అసెంబ్లీ తీర్మానం పార్లమెంటుకు రావడం చర్చనీయాంశమైనది. మన పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ బీసీలకు న్యాయం చేయడంలో ప్రత్యేక చొరవ తీసుకొన్నారని మల్లి బాబు యాదవ్ పేర్కొన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన బిసి కుల గణన ప్రకటన ను చిత్తశుద్ధితో అమలు చేయాలని మల్లి బాబు యాదవ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో , రాంరెడ్డి జగన్నాథ రెడ్డి, మేకపోతుల మహేష్ దమ్మాలపాటి సత్యం, పాటిబండ్ల ప్రసాదు, దేవండ్ల రామకృష్ణ,బాలు బాబు, రాంబాబు కమటం వెంకటేశ్వర్లు శబరినాథ్, జక్కంపూడి వెంకటేశ్వర్లు విట్టా శ్రీను నాగయ్య, రమేష్ సులోచన విశ్వనాథం, బొడ్డు లక్ష్మీనారాయణ బాలశౌరి రమణ, మొగిలి శ్రీను, మరియు తదితర కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## అకాల వర్షాల తో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి ..

**ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి చేయాలి..**





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 2/వైరా (అక్షరంన్యూస్)

కామేపల్లి:– ఇటీవల కురిసిన అకాల వర్షాలు తో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ అన్నారు.శుక్రవారం తెలంగాణ రైతు సంఘం బృందం బుధవారం రాత్రి కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పంటలను, మిర్చి, ధాన్యం కలాలు ను కామేపల్లి,ముచ్చర్ల,జాస్తిపల్లి,బాసిత్ నగర్ తదితర గ్రామాల్లో పరిశీలన చేశారుఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ మాట్లాడుతూ అనేక గ్రామాల్లో మామిడి తోటల్లో కాయలు గాలి, వర్షం కి రాలిపోవడం జరిగింది, బొప్పాయి తోటలు పూర్తిగా విరిగి పడిపోయి రైతులకు నష్టం జరిగింది అన్నారు, కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఆరబోసిన ధాన్యం తడిసి పోయింది అని, మిర్చి, మొక్కజొన్న రైతులకు కూడా నష్టం వాటిల్లింది అన్నారు, ఒకప్రక్క సరైన ధర లేక మిర్చి రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని మరోవైపు అకాల వర్షాలు కురిసి కల్లాలో ఉన్న మిర్చి తడిసి పోయింది అన్నారు. అకాల వర్షాలు తో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి అని, ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి అని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం కామేపల్లి మండల అధ్యక్షులు రాయల సత్యనారాయణ, వీరభద్రం, రాములు, అమరనేని కృష్ణ, మాడపాటి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడ గ్రామాల్లో వాడవాడ ల ఎర్ర జెండాల రెపరెపలు..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 2 /తల్లాడ(అక్షరంన్యూస్ )

తల్లాడ మండలంలో మేడేను పండుగల జరుపుకున్నారు. ఈ సందర్భంగా అన్ని గ్రామాల్లో వాడవాడనా ఎర్ర జెండాల రెపరెపలు మండలంలో గోపాలపేటలో నరసింహారావుపేటలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మారినేని రమేష్ పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుతం ప్రపంచంలో పెట్టుబడి దారి చేశారు ఆర్థిక సంక్షోభంలో ఉన్నాయని సోషలిస్టు దేశాలు ఆర్థిక స్థితిని మరింత మేరకు పరుచుకుంటున్నాయని అంతర్జాతీయ అమెరికా ఆంక్షలు నేపథ్యంలో వాణిజ్య యుద్ధాల్ని ఎదుర్కొంటున్నాయని చైనా అమెరికాకు గట్టి సవాల్ గా మారిందని సోషలిస్టు దేశాల వైపు ప్రజల ఎదురు చూస్తున్నారని ఇటీవల కాలంలో శ్రీలంకలో జరిగిన ఎన్నికల్లో వామపక్ష ప్రభుత్వం ఏర్పడిందని సామ్రాజ్యవాద పెట్టుబడిదారీ దేశాల్లో కార్మికులు ప్రజల్లో తీవ్ర నిరసన ఉందని లక్షలాది మంది వీధుల్లోకి వచ్చి తమ నిరసన తెలియజేస్తున్నారని అన్నారు. మన దేశంలో ప్రధాని మోడీ దీని వ్యతిరేకతను కప్పిపుచ్చటం కోసం ప్రజల మధ్య కుల మతాల పేరుతో విడదీసి ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలపై భారాలు వేస్తున్నారని పన్నుల రూపంలో వచ్చిన సొమ్మును కార్పొరేట్లకు కట్టబెడుతున్నారని అన్నారు. గత 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న భీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యం చేసిన ఫలితంగా టిఆర్ఎస్ ను ఓడించి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారాన్ని ఇచ్చారని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 18 నెలలు అయినా ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందని మే డే స్ఫూర్తితో ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసేంతవరకు పోరాటాల ద్వారానే సాధించుకోవాలని పిలుపునిచ్చారు. కుర్నవల్లిలో సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి సేలం సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రావు నల్లమౌతు మోహన్ రావు పులి కృష్ణయ్య కళ్యాణపు కృష్ణయ్య సేలం పక్కీరమ్మ చల్లా నాగేశ్వరరావు సత్తెనపల్లి నరేష్ షేక్ మస్తాన్ షేక్ నన్నేసాహ టబ్ రాజబోయన సైదులు దెబ్బల సురేష్ ఆదోరి జీవరత్నం ఐలూరి రామిరెడ్డి కట్ట దరగయ్య దూల జనార్ధన్ కోటిరెడ్డి సూరంపల్లి గోపాల్ రావు సాయిని ప్రకాష్ రావు వేల సంఖ్యలో పార్టీ సభ్యులు సానుభూతిపరులు కార్మికులు పాల్గొన్నారు.




## కార్మికుల సంక్షేమం కోసం కృషి చేసిన నీలంకు శ్రమశక్తి పురస్కారం

**% మండల ప్రజలు, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకుల అభినందనలు**

జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) మే 02: కార్మికుల సంక్షేమం కోసం అంకిత భావంతో కృషి చేసిన జనగామ జిల్లా ఐఎన్టీయుసీ అధ్యక్షుడు, విద్యుత్తు ఉద్యోగుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం ఐలేష్ చేసిన సేవలను గుర్తించిన తెలంగాణ ప్రభత్వం మే డే పురస్కారం–2025 కు ఆయనను ఎంపిక చేసింది. ఈ మేరకు మే డే సందర్భంగా హైదరాబాద్ లో గురువారం రా త్రి జరిగిన కార్యక్రమంలో కార్మిక ఉపాది, శిక్షణ కర్మాగారాల శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ ఎం.దాన కిశోర్ చేతుల మీదుగా నీలం ఐలేష్ మే డే పురస్కారంను అందుకున్నారు. రఘునాథపల్లి మండల కేంద్రానికి చెందిన నీలం ఐలేష్ 1993 లో విద్యుత్తు శాఖ ఉద్యోగిగా చేరి ఇటు ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తూనే అటు విద్యుత్తు శాఖలో పని చేస్తున్న కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తూ అంచెలంచెలుగా డివిజన్, జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకుడిగా ఎదిగి, కార్మికుల యోగ, క్షేమాలను తెలుసుకుంటూ వారి కష్ట సుఖాలలో పాలుపంచుకుంటు, సామాజిక సేవలను గుర్తించిన ప్రభుత్వం మే డే పురస్కారం–2025 కి ఎంపిక చేసింది. శ్రమశక్తి పురస్కారం రావడం పట్ల విద్యుత్తు శాఖకు సంబంధించిన కార్మిక సంఘం రాష్ట్ర నాయకులతో పాటుజిల్లా స్థాయి కాంగ్రెస్ నాయకులు, మండల ప్రజలు నీలం ఐలేష్ ను అబినందించారు.



# ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపి వేసి శాంతి చర్చలు జరపాలని మానవహారం..





ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 2 (అక్షరంన్యూస్)

అఖిలపక్ష రాజకీయ పార్టీలు,ప్రజా సంఘాలు, ప్రజాస్వామిక హక్కుల సంఘాల ఆధ్వర్యంలో ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ అంబేద్కర్ చౌరస్తాలో మానవహారం నిర్వహించారు.ఖమ్మం: మధ్య భారత దేశంలో ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీ లపై జరుగుతున్న నరమేధాన్ని వెంటనే ఆపివేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలని డిమాండ్ చేస్తూ 02/05/2025 ఈరోజు ఉదయం 10 గంటలకు జడ్పీ సెంటర్ (అంబేద్కర్ చౌరస్తా) వద్ద మానవహారం నిర్వహించారు.

దీనికి కాకి భాస్కర్, రవి మారుత్ నిర్వాహకులుగా వ్యవహరించగా సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ తాతా మధు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, మాస్ లైన్ జిల్లాకార్యదర్శి గోకనపల్లి వెంకటేశ్వర్లు, న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాజేంద్రప్రసాద్, టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్రావు, తెలంగాణ పీపుల్స్ జేఏసీ జిల్లా కన్వీనర్ దేవిరెడ్డి విజయ్, జర్నలిస్ట్ యూనియన్ జిల్లా కార్యదర్శి చిర్ర రవి,సేవాలాల్ సేన అధ్యక్షులు కిషన్ నాయక్,ఆమ్ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు స్వర్ణ సుబ్బారావు, భారత్ బచావో జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ ఎం.ఎఫ్ గోపీనాథ్,డాక్టర్ యలమంచిలి రవీంద్రనాథ్,ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ....అడవిలో ఉన్నటువంటి ఖనిజ సంపదను స్వదేశీ, విదేశీ కార్పొరేట్ పెట్టుబడి దారులకు ఆదాని, అంబానీ లకు వాళ్ల ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వం పారా మిలిటరీ బలగాలు, గ్రేహౌండ్స్ దళాలు, సిఆర్పిఎఫ్, బస్తర్ ఫైటర్స్ సి- 60 కమాండోలు సంయుక్తంగా ఆదివాసులపై దాడులు చేస్తూ అనేక రకాల ఇబ్బందులకు గురి చేస్తున్నారు. దేశ సరిహద్దుల్లో పాకిస్తాన్ బార్డర్ లో లేదా బంగ్లాదేశ్,చైనా సరిహద్దుల్లో ఉండాల్సినటువంటి బలగాలని ఈ దేశ పౌరులైనటువంటి ఆదివాసుల పైన దాడులు చేయడం దుర్మార్గమన్నారు. మావోయిస్టు ముక్తభారత్ అని మాట్లాడుతూ మావోయిస్టులను తుద ముట్టించడమే మా లక్ష్యం అని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా మాట్లాడడం ప్రజాస్వామికమన్నారు. ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కి రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తూ ప్రజల పైన నరమేధాన్ని ప్రదర్శిస్తున్నా రన్నారు. ఈ దేశ ప్రజలైనటువంటి ఆదివాసులను నిర్బంధంగా అణిచివేయడం సహించరానిదని దీన్ని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా మన్నారు. మరొక ప్రక్క కాల్పుల విరమణ పాటించండి అని మావోయిస్టు పార్టీ శాంతి చర్చలకు మేము సిద్ధంగా ఉన్నామని తెలియజేసినప్పటికీ నేటికీ కనీస స్పందన లేకపోవడం నిరంకుశ పాలనకు నిదర్శనం అన్నారు.మరొకపక్క మేధావులు,రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెస్తున్నప్పటికీ స్పందించకపోవడం సరైన విధానం కాదని అన్నారు. ఆదివాసులపై కొనసాగుతున్న ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేసి కేంద్ర బలగాలని వెనక్కి పంపాలని, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. లేనిపక్షంలో కేంద్ర ప్రభుత్వం దిగివచ్చే విధంగా ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ మానవహారం కార్యక్రమంలో యలముడి కృష్ణయ్య,గుంతటి వీరభద్రం, సిఎల్ సి రాష్ట్ర నాయకులు విప్లవ కుమార్, హెచ్ ఆర్ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఖాదర్ బాబా, తెలంగాణ విద్యావంతుల వేదిక ఉపాధ్యక్షులు నరేందర్, రమేష్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాయకులు మోడం వెంకన్న, అశోక్, తెలంగాణ కార్మిక సంఘం నాయకులు దాసరి శ్రీను,దశరథ, జానీ, మహిళా సంఘం నాయకురాలు ఝాన్సీ,పోటు కళావతి,శోభ మంగతాయి, విద్యార్థి సంఘాల నాయకులు మస్తాన్, ప్రవీణ్,రామకృష్ణ,వెంకటేష్ అంబేద్కర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు లింగాల రవికుమార్, టిఎంఆర్పీఎస్ రాష్ట్ర నాయకులు పేర్ల మధు, మాల మహానాడు నాయకులు సుధాకర్ వివిధ రాజకీయ పార్టీల నాయకులు వై విక్రం, సింగు నర్సింగరావు,రషీద్, పగడాలనాగరాజు, లక్ష్మీనారాయణ, సర్దార్ హుస్సేన్, ఈ మానవహారంలో ప్రజలు, ప్రజాస్వామికవాదులు, మేధావులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా ఇందోజు రమేష్..





ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 2 (అక్షరంన్యూస్)

కల్లూరు మండల నూతన లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా ఇందోజు రమేష్ ను ఏకగ్రీవంగా ఎన్నికైనారు. గురువారం కల్లూరు పట్టణంలో ఉన్న ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జరిగిన సమావేశం లయన్స్ క్లబ్ రీజినల్ చైర్మన్ చలువాది నగేష్ కుమార్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో కల్లూరు మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా ఇందోజు రమేష్, సెక్రటరీ కిన్నెర ఆనందరావు, ట్రెజరర్ దారా శ్రీనివాసరావు, వైస్ ప్రెసిడెంట్ రాయల మురళీధర్ రావు లను ఏకగ్రీవంగా ఎన్నికైనారు. నూతనంగా ఎన్నికైన మండల కమిటీనీ శాలువాలతో ఘనంగా సన్మానించారు. నూతన కమిటీ సేవా దృక్పథంతో అనేక కార్యక్రమాలు చేయాలని ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సీనియర్ నాయకులు సూచించారు.ఈ కార్యక్రమంలో గంగుల నారాయణరావు, రాయల నాగేశ్వరరావు, చారుగుండ్ల. అచ్యుతరావు, గులివెందుల. అప్పలనాయుడు, గుర్రం చిన్న శీను ,అనుమోలు. వెంకటేశ్వరరావు, దారా శ్రీనివాసరావు, పసుమర్తి రాంబాబు, అనుమోలు మురళి, అనుమోలు శ్రీనివాసరావు,మాజీ అధ్యక్షులు కొప్పరపు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పై బురదజల్లే ప్రయత్నం చేస్తే ప్రజల చేతిలో గుణపాఠం తప్పదు

**రాజయ్యకు సవాల్ విసిరిన మండల కాంగ్రెస్ నాయకులు**



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)మే 02: ప్రజా సంక్షేమం కోసం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సేవ చేయడమే లక్ష్యంగా ఎంచుకుని అహర్నిషలు అంకిత భావంతో పని చేస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య నిరాధారమైన ఆరోపణలకు పాల్పడడం ఆయన దివాళ కోరుతనానికి నిదర్శనమని జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు మండిపడ్డారు. మండలంలోని కంచనపల్లిలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయనతో పాటు కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి మాట్లాడుతూ స్టేషన్ ఘనాపూర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం బీఆర్ఎస్ కు రాజీనామా చేసి అధికార కాంగ్రెస్ పార్టీలో చేరి సంపూర్ణ అభివృద్దే ధ్యేయంగా పని చేస్తున్న కడియం శ్రీహరి పని తీరు చూసి ఓర్వలేకనే రాసలీల రాజయ్య అసత్య ఆరోపణలు చేస్తున్నారని, రాజయ్య నిజ స్వరూపం నియోజకవర్గ ప్రజలందరికి తెలుస నన్న విషయాన్ని ఆయన గమనించుకోవాల్సిన అవసరం ఉందని, హద్దులు మీరి మాట్లాడితే ప్రజలే కీలెరిగి వాత పెడ తారని రాజయ్యను హెచ్చరించారు. కాంగ్రెస్ జెండాతో అసెంబ్లీకి ఎన్నికయిన రాజయ్య, తన స్వార్థ ప్రయోజనాల కోసం టీఆర్ఎస్ లో చేరిన విషయాన్ని మర్చిపోయి, కడియం కాంగ్రెస్ లో చేరడాన్ని విమర్శించడం ఎంత వరకు సమంజసమో ఆయ సిన విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు. దళిత బంధు, అంగన్వాడీ పోస్టులతో పాటు దళిత, గిరిజన మహిళల జీవితాలతో చెలగాటమాడిన రాజయ్య.. నీకు దమ్ము.. ధైర్యం ఉంటే రఘునాథపల్లి మండలంలోని ఏ గ్రామంలో నైనా నీవు పాల్పడిన ఆ , క్రమాలపై బహిరంగ చర్చకు సిద్ధమా.. అని మండల కాంగ్రెస్ నాయకులు సవాల్ విసిరారు. తెలంగాణ తొలి ఉప ముఖ్యమం త్రినని గొప్పలు చెప్పుకుంటున్న నువ్వు తెలంగాణాలో బర్తరఫ్ అయిన తొలి ఉప ముఖ్యమంత్రివి నువ్వేనన్న విషయాన్ని మర్చిపోవద్దని, కడియం శ్రీహరిపై బురదజల్లే ప్రయత్నం చేస్తే ప్రజల చేతిలో తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. సమావేశ%శీ%లో తాజా మాజీ జడ్పీటీసీ బొల్లం అజయ్మణికంఠ, కోళ్ల రవిగౌడ్, ఎండి. బాషమియా లోనే శ్రావణ్ కుమార్, అయితా జయరాములు, కొలిపాక మల్లేష్, తాటికొండ వెంకటేష్ యాదవ్, మార్కెట్ డైరెక్టర్లు తోటకూరి రమేష్, బంద కుమార్, మహమ్మద్ బాషు మియా, సిద్ధేశ్వర్, నాయకులు రంగోజు ఈశ్వరయ్య ఓరుగంటి మనోహర్, రాపోలు రామ్మూర్తి, లోనే రవిందర్, కావటి భాస్కర్, పురుషోత్తం, బిక్షపతి నాయక్, వెంకటేశ్వర్లు, సౌందర్య, ఏలియా, గొల్లూరి వృద్వి తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం రూల్స్ ప్రకారం దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**మే నెల చివరి వరకు ప్రతి దరఖాస్తు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలి..**

**ప్రభుత్వం అందించే ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన నిరుపేదలకు కేటాయించాలి..**

**నీట్ యు.జి. ప్రవేశ పరీక్ష సజావుగా నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలి..**

**.భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సుల దరఖాస్తుల పరిష్కారం, ఇందిరమ్మ ఇండ్లు, నీట్ ప్రవేశ పరీక్ష ల నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి పొంగులేటి, సి.ఎస్.**







ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 2 (అక్షరంన్యూస్)

భూ భారతి చట్టం రూల్స్ ప్రకారం ప్రజల నుండి వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.

శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖామంత్రి పొంగులేటి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ లతో కలిసి భూ భారతి చట్టం, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం, ఇందిరమ్మ ఇండ్లు, నీట్ యు.జి

. ప్రవేశ పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్లు, రెవెన్యూ డివిజన్ అధికారులు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.లి కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పైలెట్ ప్రాజెక్టు క్రింద చేపట్టిన 4 మండలాల్లో రెవెన్యూ సదస్సుల్లో

భూ సమస్యలపై ప్రజల నుంచి 12 వేల 759 దరఖాస్తులు వచ్చాయని, భవిష్యత్తులో జరిగే రాష్ట్ర వ్యాప్త రెవెన్యూ సదస్సులలో ఎక్కువ మొత్తంలో దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని అన్నారు.

గ్రామాల్లో ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు

పరిష్కరిస్తే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని అన్నారు. భూ భారతి చట్టంలో దరఖాస్తు చేసుకునే సమయంలో సరిగ్గా దరఖాస్తు నమోదు అయ్యేలా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రభుత్వ భూములలో పొజిషన్ ఉన్న రైతుల దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించాలని, భూమి లేని నిరుపేదలు పోజిషన్ లో ఉంటే వారికి పట్టాలు ఇచ్చేందుకు ముఖ్యమంత్రితో చర్చించి సానుకూలంగా నిర్ణయం తీసుకుంటామని మంత్రి తెలిపారు.

పట్టాలు ఉండి పొజిషన్ లో లేని దరఖాస్తులను కూడా పరిశీలించాలని అన్నారు.హై కోర్టు నుంచి అనుమతి రాగానే సాదా బైనామా దరఖాస్తులు పరిష్కారం చేయాలని, దీనికి అవసరమైన కార్యాచరణ పూర్తి చేయాలని మంత్రి సూచించారు.

భూ సర్వేకు సంబంధించిన సమస్యలు, ఆర్.ఎస్.ఆర్. ఎక్సెస్ సమస్యలు పరిష్కరించాలని, భూ సేకరణ క్రింద ప్రభుత్వం సేకరించిన భూముల రికార్డులు అప్ డేట్ చేయాలని మంత్రి కలెక్టర్ లను ఆదేశించారు. మే నెల చివరి వరకు రెవెన్యూ సదస్సులో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి తప్పులు లేకుండా పరిష్కారం చూపాలని మంత్రి తెలిపారు.

లిపైలట్ ప్రాజెక్టు జిల్లాలు మినహాయించి మిగిలిన జిల్లాలలో ఒక మండలాన్ని పైలట్ గా తీసుకొని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యలపై ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకొనుటకు చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు.లి అటవీ భూముల వివాదాల పరిష్కారానికి కూడా కృషి చేయాలని అన్నారు. లిప్రభుత్వం అందించే ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన నిరుపేదలకు కేటాయించాలని, ఇందిరమ్మ కమిటీల నుంచి వచ్చిన లబ్ధిదారుల జాబితాను అధికారులు క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం చెక్ లిస్ట్ రూపొందించుకొని అర్హులైన తుది జాబితాను తయారు చేయాలని అన్నారు.లి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక లబ్ధిదారులకు ఉచితంగా అందించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. బేస్మెంట్ పూర్తి చేసుకున్న ఇళ్లకు ఇటీవలే లక్ష రూపాయలు విడుదల చేశామని, ఇంటి నిర్మాణాలలో పురోగతి రావాలని, కలెక్టర్లు హౌసింగ్ శాఖపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. లిహౌసింగ్ కోసం ప్రత్యేకంగా ప్రతి మండలానికి అసిస్టెంట్ ఇంజనీర్లను ప్రభుత్వం కేటాయిస్తుందని అన్నారు.లి ప్రతి రోజు ఇంచార్జి మంత్రులతో సమన్వయం చేస్తూ అర్హుల జాబితా ప్రకటించి ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించి గ్రౌండ్ చేయాలని అన్నారు.లిఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద వార్తాపత్రికల్లో వచ్చే వ్యతిరేక వార్తలకు ఎప్పటికప్పుడు రిజై%శీ%డర్ లు జారీ చేయాలని అన్నారు.లి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని, ప్రజలకు చెల్లింపులు సకాలంలో అందుతుందని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న లిరాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు మాట్లాడుతూలి భూ భారతి చట్టం పైలెట్ ప్రాజెక్టు క్రింద వచ్చిన దరఖాస్తులను చట్టం ప్రకారం పరిష్కరించాలని సూచించారు. అధికారులు అందుబాటులో ఉన్న సమయాన్ని దృష్టిలో ఉంచుకొని దరఖాస్తుల స్క్రూటిని మార్గం సుగమం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి భూ భారతి దరఖాస్తుదారుల సమస్యల పరిష్కారం చేపట్టాలని అన్నారు.

లిపేదలకు ప్రభుత్వం అందించే శాశ్వత ఆస్తి ఇందిరమ్మ ఇండ్లని, ఇది ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మమైన కార్యక్రమం అని, అర్హుల జాబితా ఎంపిక చేయడం చాలా కీలకం అవుతుందని, అనర్హులకు పథకం అందితే ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందనిలి అధికారులు పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని సి.ఎస్. తెలిపారు. లినీట్ యూ.జి. ప్రవేశ పరీక్షలపై సి.ఎస్. మాట్లాడుతూ గతంలో జరిగిన ఎటువంటి పొరపాట్లు పున:రావృతం కాకుండా జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలని సిఎస్ కలెక్టర్లకు సూచించారు.లి నీట్ యు.జి. ప్రవేశ పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలని, ఏర్పాట్లలో ఎక్కడా లోటు రాకుండా చూసుకోవాలని అన్నారు.లినీట్ యు.జి. ప్రవేశ పరీక్షకు జిల్లా స్థాయిలో చేస్తున్న ఏర్పాట్ల గురించి అభ్యర్థులకు తెలిసే విధంగా పత్రికల, మీడియా ద్వారా ప్రచారం కల్పించాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు ముందుగానే సకాలంలో చేరుకునేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు.లి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి నేలకొండపల్లి మండలంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో 23 రెవెన్యూ గ్రామాల నుంచి 3 వేల 224 దరఖాస్తులు వచ్చాయని, వీటిలో 1264 సాదా బైనమా దరఖాస్తులు వచ్చాయని, కటాఫ్ తేది 2 జూన్ 2014 తర్వాత 700 మంది, కటాఫ్ తేది లోపు ఉన్న దరఖాస్తులు 564 ఉన్నాయని, వీటిలో 264 ఆన్ లైన్ దరఖాస్తులు చేసుకున్నారని, క్షేత్రస్థాయి తనిఖీలలో 30 మంది మాత్రమే ఫీల్డ్ లో ఉన్నారని తెలిపారు. పొజిషన్ లో ఉండి లింక్ డాక్యుమెంట్ ఉంటే సాదా బైనామా దరఖాస్తులు పరిష్కారం అవుతాయని రైతులకు అవగాహన కల్పించామని తెలిపారు. సాధా బైనామా దరఖాస్తులు కాకుండా వచ్చిన 1675 దరఖాస్తులలో సర్వే నెంబర్, విస్తీర్ణం తప్పు దరఖాస్తులు అధికంగా ఉన్నాయని, వీటిలో ఇప్పటి వరకు 900 దరఖాస్తుల స్క్రూటిని పూర్తయిందని అన్నారు. అసైన్డ్ భూములు సమస్యలు 94 వచ్చాయని కలెక్టర్ తెలిపారు. నేలకొండపల్లి మండలంలో 7 బృందాలతో భూ సర్వే కు ప్రణాళిక సిద్ధం చేశామని, 20 రోజుల వ్యవధిలో సర్వే చేసి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. రైతుల నుంచి సానుకూలంగా స్పందన వస్తుందని అన్నారు.

ఈ వీడియో సమావేశంలో ఎస్డీసి ఎం. రాజేశ్వరి, ఆర్డీఓలు నరసింహా రావు, ఎల్. రాజేందర్, హౌసింగ్ ఈ.ఈ. భూక్యా శ్రీనివాస్, డీపీఓ ఆశాలత, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, నేలకొండపల్లి మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 53వ డివిజన్ లో చలివేంద్రం ప్రారంభించిన..జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 2 (అక్షరంన్యూస్)

ఖమ్మం గట్టయ్య సెంటర్ లో భారతీయ జనతా పార్టీ 53వ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ శ్రీలత , ఖమ్మం టూ టౌన్ అధ్యక్షులు వెంకటనారాయణ యాదవ్ సమక్షంలో మండుతున్న ఎండలకు ప్రయాణికుల మరియు 53వ డివిజన్ ప్రజల దాహం తీర్చేందుకు ఏర్పాటు చేస్తున్నటువంటి చలివేంద్రాన్ని జిల్లా బీజేపీ అధ్యక్షులు నెల్లూరికోటీశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో గోవిందరావు , పెరుగు వెంకటరమణ , సన్నే ఉదయ ప్రతాప్ , అల్లిక అంజయ్య , నున్న రవి , ఈవి రమేష్ , మంద సరస్వతి , మేకల నాగేందర్ , వేల్పుల సుధాకర్ , వీరవెల్లి రాజేష్ , రవి రాథోడ్ , శ్యామ్ రాథోడ్ , తాజనత భద్రం , గుత్తా వంశీ కుమిలి శీను , కొనతం లక్ష్మణ్ , గడిల నరేష్ , మారుతి వీరభద్ర ప్రసాద్ , అనిత , విజయ రెడ్డి , 2 టౌన్ నాయకులు డివిజన్ ప్రజలు , పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు .



# కంచనపల్లి ఫ్యాక్స్ చైర్మన్ గా అయితా జయరాములు

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)మే 02: కంచనపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గా కంచనపల్లి డైరెక్టర్ అయితా జయరాములు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ ఎన్నిక కోసం శుక్రవారం జరిగిన ప్రత్యేక సమావేశానికి జిల్లా సహకార కార్యాలయం అసిస్టెంట్ రిజిస్ట్రార్లు దివ్య, వేణుగోపాల్ పరిశీలకులుగా హాజరయ్యారు. గతంలో చైర్మన్ గా పని చేసిన చీమలపాటి రవిందర్ మార్చి 17న మృతి చెందిన విషయం విదితమే. ఈ సందర్భంగా నూతన చైర్మన్ గా ఎన్నికయిన జయరాములు మాట్లాడుతూ రైతులకు మరింత మెరుగైన సేవలు అందించడానికి అంకిత భావంతో కృ షి చేస్తానని అన్నారు. ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడుకోళ్ల రవి గౌడ్ కి కృతజ్ఞతలు తెలిపారు.



# అథ్లెటిక్స్ కోచింగ్ క్యాంప్ ను సద్వినియోగించాలి..






## జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ .అధ్యక్షులు..డాక్టర్ యుగంధరెడ్డి

భద్రాద్రి కొత్తగుడెం జిల్లా, మే 2 (అక్షరంన్యూస్)

భద్రాద్రి కొత్తగుడెం జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధ్వర్యంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వారు సూచనలో పాల్వంచ ,శ్రీనివాస కాలనీ ,మిని స్టేడియం లో నిర్వహిస్తున్న వేసవి అథ్లెటిక్స్ శిక్షణ శిబిరాన్ని భద్రాద్రి కొత్తగుడెం జిల్లా ఒలింపిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టరు జి .యుగంధర రెడ్డి ఒలింపిక్ జండా ఊపి శిబిరాన్ని ప్రారంభించారు .ఈ సందర్భముగా అయన మాట్లడుతూ ఈ కోచింగ్ క్యాంప్ ద్వారా పిల్లలకు మంచి వ్యాయామము ,వినోదము తో పాటు క్రమ శిక్షణ నేర్చుకోవాలని కోరారు. మంచి శిక్షణ పొందిన కోచ్ నాగేందర్ ద్వారా ఈ క్యాంపు లో అథ్లెటిక్స్ లో మెలకువలు నేర్చుకొని రాష్ట్ర స్తయి లో పతకాలు గెలుపొందలని కోరారు . ఈ కార్యక్రమము లో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి కె.మహిధర్ , ఐటిడిఎ వెల్ఫేరె ఆఫిసర్ చంద్రమౌళి అథ్లెటిక్ కోచ్ లు పి .నాగేందర్ ,ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# టీం వర్క్ తోనే అభివృద్ధి సాధ్యం..






- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- సింథటిక్ రన్నింగ్ ట్రాక్ నిర్వహణకు పక్కా ప్రణాళిక..
- 20 ఎకరాలలో క్రికెట్ స్టేడియం నిర్మాణానికి కృషి..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 2 (అక్షరంన్యూస్) ఒక సంస్థ, వ్యవస్థ అభివృద్ధిలో నడవాలంటే టీం వర్క్ చాలా ముఖ్యమని, ఒక్కరి వల్ల ఏదీ సాధ్యం కాదని, టీం వర్క్ తోనే అభివృద్ధి సాధ్యం అవుతుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.

శుక్రవారం మంత్రి, ఖమ్మం నగరంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి సర్దార్ పటేల్ స్టేడియంలో 8 కోట్ల 50 లక్షలతో చేపట్టిన సింథటిక్ రన్నింగ్ ట్రాక్, 50 లక్షలతో చేపట్టిన టేబుల్ టెన్నిస్ షెడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ సింథటిక్ రన్నింగ్ ట్రాక్ తెలంగాణ రాష్ట్రంలో 5 చోట్ల మాత్రమే అందుబాటులో ఉందని, ఖమ్మం నగరంలో 6వ సింథటిక్ రన్నింగ్ ట్రాక్ నిర్మించుకుంటున్నామని, ఈ సౌకర్యం కల్పించడం వల్ల భవిష్యత్తులో ఖమ్మం నుంచి మంచి క్రీడాకారులు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. సింథటిక్ రన్నింగ్ ట్రాక్ ను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని, రన్నింగ్ ట్రాక్ నిర్మాణంతో పాటు నిర్వహణకు కూడా పక్కా ప్రణాళిక రూపొందించాలని అన్నారు. మన పిల్లలకు మంచి శిక్షణ అందించే విధంగా కోచ్ లను ఎంపిక చేయాలని అన్నారు.లిక్రికెట్ క్రీడాకారులకు స్టేడియం ఏర్పాటు చేసేందుకు 20 ఎకరాల భూమి గుర్తించాలని మంత్రి ఆర్డిఓకు సూచించారు. వైద్య కళాశాల, సమీకృత గురుకులంతో పాటు ఖమ్మంకు అందుబాటులో ఉండేలా పెద్ద స్టేడియం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్లి మంజూరు చేయిస్తానని అన్నారు. ఒక సంస్థ, వ్యవస్థ నడవాలంటే టీం వర్క్ చాలా ముఖ్యమని, ఒక్కరి వల్ల ఏదీ సాధ్యం కాదని, క్రీడల వల్ల మనం టీం వర్క్ నేర్చుకుంటామని అన్నారు. పాలన పరంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు బృందంగా పనిచేస్తే భవిష్యత్ తరాలకు మెరుగైన వసతులు కల్పించవచ్చని అన్నారు. భారత దేశంలో క్రీడలు మరింత పెరగాల్సిన అవసరం ఉందని, సీఎం రేవంత్ రెడ్డి సైతం క్రీడలకు ప్రాధాన్యత కల్పిస్తూ స్టేడియం, మినీ స్టేడియం నిర్మాణాలకు కృషి చేస్తున్నారని, గ్రామీణ ప్రాంతాల నుంచి నైపుణ్యం గల క్రీడాకారులు బయటకు రావాలని ఆకాంక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.లి

సర్దార్ పటేల్ స్టేడియం అభివృద్ధికి ఎటువంటి అవసరాలు ఉన్న కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లాలని మంత్రి సూచించారు. ఖమ్మం నగరంలో క్రీడల అభివృద్ధికి తమ వంతు కృషి చిత్తశుద్ధితో చేస్తామని అన్నారు. లిఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూలి సింథటిక్ రన్నింగ్ ట్రాక్ ఖమ్మం నగరంలో ఏర్పాటు చేయడం చాలా సంతోషమని అన్నారు.లి1979-80 రోజులలో 400 మీటర్ల పరుగు పందెంలో తాను పాల్గొన్నానని ఎంపీ గుర్తు చేశారు గతంలో మన దగ్గర సింథటిక్ ట్రాక్ ఉండేది కాదని, బొగ్గుతో తయారు చేసిన ట్రాక్ పై అభ్యాసం చేసే వారమని అన్నారు. సింథటిక్ ట్రాక్ పై పరుగు కోసం మంచి శిక్షణ అవసరం అవుతుందని ఎంపి అధికారులకు సూచించారు. హాకీ క్రీడ కోసం ట్రాక్ ఏర్పాటుకు గల అవకాశాలు పరిశీలించాలని అధికారులకు తెలిపారు.లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి 25 సంవత్సరాల క్రితం ఖమ్మం నగరంలో సర్దార్ పటేల్ స్టేడియం నిర్మాణానికి మంత్రి తుమ్మల శంకుస్థాపన చేశారని, నేడు అదే స్టేడియంలో మంత్రి వివిధ సౌకర్యాల కల్పనకు కృషి చేస్తున్నారని కలెక్టర్ తెలిపారు. లిరాష్ట్రంలోని ఏ ఇతర జిల్లాల్లో ఖమ్మం స్టేడియంలో ఉన్న వసతులు, సౌకర్యాలు లేవని అన్నారు.లి క్రీడాకారుల పట్ల ప్రత్యేకమైన ప్రేమతో ఈ సౌకర్యాలు సృష్టించినందుకు మంత్రికి కలెక్టర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

లిక్రీడల ద్వారా జీవితంలో ముఖ్యమైన పాఠాలు నేర్చుకోవచ్చని, స్వీయ నియంత్రణ, టీం స్పిరిట్, ఓటమి నుంచి కోలుకొని విజయం వైపు కొనసాగడం వంటి అనేక మంచి గుణాలు నేర్పిస్తుందని అన్నారు.లి ప్రతి రోజు కొంత సమయం క్రీడలకు కేటాయించాలని కలెక్టర్ సూచించారు. ప్రజల ఆర్థిక అభివృద్ధితో పాటు వారి మానసిక ఉల్లాసం, శారీరక ఎదుగుదలకు దోహదపడే క్రీడలను మన జిల్లాలో ప్రోత్సహించడం సంతోషంగా ఉందని అన్నారు.

లిలిమున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూలి సింథటిక్ రన్నింగ్ ట్రాక్, టేబుల్ టెన్నిస్ హాల్ నిర్మాణానికి నేడు శంకుస్థాపన చేసుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. వాలీబాల్ గ్రౌండ్ నిర్మాణానికి వచ్చిన ప్రతిపాదనలు కూడా పరిశీలించి త్వరలో మంజూరు చేస్తామని అన్నారు. ఖమ్మం నగరంలో కనీస సౌకర్యాలతో పాటు పిల్లలకు క్రీడలు ఆడుకునేందుకు వసతుల కల్పన చేస్తున్నామని, ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. లిఅనంతరం సర్దార్ పటేల్ స్టేడియంలో శిక్షణ తీసుకున్న క్రీడాకారులు ఇటీవల నిర్వహించిన సి.ఎం. కప్ 2024 రాష్ట్ర స్థాయి పోటీలలో ఎక్కువ పతకాలు సాధించిన సందర్భంగా వారిని మంత్రి అభినందించారు. సీఎం కప్ విజేతలకు బహుమతుల ప్రదానం చేశారు.లి అంతకుముందు ఐటీ హబ్ నుండి ఎన్టీఆర్ సర్కిల్ వరకు కోటి 25 లక్షలతో నిర్మించనున్న ఫుట్ పాత్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు."ఈ కార్యక్రమంలోలి జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి టి. సునీల్ రెడ్డి, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, కార్పొరేటర్ లు, ప్రజా ప్రతినిధులు, క్రీడా అసోసియేషన్ ప్రతినిధులు, క్రీడాకారులు, సంబంధిత అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి లో టాప్పర్స్ గా నిలిచినా విద్యార్థినీలను మహిళా శక్తి అవార్డు తో సత్కారం

## యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బోనాసి క్రాంతి కుమార్



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) మే 02 : మండలంలో ని ఖిలషాపురం గ్రామ ప్రభుత్వ పాఠశాలలో చదువుతు, 547మార్కులతో ఎస్. కిరణ్మయిమొదటి స్థానం లొ529 మార్కులతో మానసరెండవ స్థానం లొ నిలవగా యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బోనాసి క్రాంతి కుమార్ వారిని యూత్ కాంగ్రెస్ ప్రతిష్టాత్మక శక్తీ అవార్డుతో సత్కరించా రు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిషత్తులో ఉన్నత చదువులు చదివి, తోటి విద్యార్థులకు స్ఫూర్తి గా నిలుస్తూ, ఉన్నత సమాజ నిర్మాణం కొరకు పాటుపడాలి అని సూచించారు.

ఈ కార్యక్రమం యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి చిటకోయిల హరిష్ అధ్యక్షతన జరగగా జిల్లా ప్రధాన కార్యదర్శి చిటకోరు సంపత్, గ్రామ అధ్యక్షులు కుమార్, మాజీ సర్పంచ్ శ్రీధర్, మాజీ ఎంపీటీసీ కృష్ణ, మండల యూత్ అధ్యక్షులు రామకృష్ణ, ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేష్, గ్రామ సీనియర్ నాయకులు,గడ్డం.అంజయ్య,దేవరాయ.రాంచంద్రయ్య,రంగు.సంతోష్ కుమార్, యూత్ అధ్యక్షులు బక్క రాజు, నితిన్, తరుణ్, వివేక్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు అభినందనలు




రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మే -02(అక్షరం న్యూస్ )

విద్యార్థులు చదువు సంబంధమైన పోటీలో పాల్గొనడం వల్ల నైపుణ్యాలను మరింత మెరుగుపరచుకొవచ్చునని పోతుగల్ గ్రామ యువకులు అన్నారుముస్తాబాద్ మండలంలోని పోతుగల్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో చదివి అత్యున్నత మార్కులు సాధించిన విద్యార్థులను గ్రామ యువ నాయకులు. శుక్రవారం అభినందించారు.ఈ సంధర్భంగా యువ నాయకులు జంగా రాజు మాట్లాడుతూ మీరు ఇలాగే చదివి ఉన్నత శిఖరాలను చేరాలని ఆకాంక్షంచారు. అనంతరం. తోట ధర్మేందర్ మాట్లాడుతూ మారుమూల గ్రామంలో నుండి ఇంత మంచి మార్కులు పొందడం అభినందనీయమన్నారు. కావటి మహిపాల్ మాట్లాడుతూ భవిష్యత్తులో మీకు ఎలాంటి అవసరం వచ్చినా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. విద్యార్థులు వంగపల్లి హారిక 552, లకావత్ గణేష్ 536, మాచర్ల శరణ్య 530, చేపూరి వర్ష 530, బాలిగారి వైష్ణవి 524, గీస వైష్ణవి 515, మెతుకు వర్షిని 504, రాగుల చరణ్ 511, రాచర్ల శివ సాయి 518 మార్కులు సాధించారుఉత్తీర్ణతకు కృషి చేసిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జంగరాజు, కావటి మహిపాల్, తోట ధర్మేందర్, బొబ్బిలి రాజశేఖర్,వంగపెల్లి వెంకటేష్, శ్రీను, ఉపాధ్యాయులు భూపతి, రాజిరెడ్డి విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు

# పదో తరగతి పరీక్షల ఫలితాల్లో మండల టాపర్ కి అభినందన




రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/మే-02(అక్షరం న్యూస్)

ముస్తాబాద్ మండలంలోని కొండాపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో చదివి మండల స్థాయి ఫస్ట్ ర్యాంక్ మార్కులు సాధించిన ఎండీ సానియా 568/600, పాఠశాల ద్వితీయ ర్యాంకు ఎం. కీర్తన, 500 పైగా మార్కులు సాధించిన ఏడుగురు విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలోఈవిద్యార్థులను ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు, స్థానికులు శుక్రవారం శాలువాతో సత్కరించి అభినందించారు ఘనంగా సన్మానించారు.ప్రధానో పాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ తో తగిన నైతిక విలువలతో చక్కటి ప్రణాళికతో విద్యను అభ్యసిస్తే ఉన్నత శిఖరాలకు చేరు కుంటారన్నారు . విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో కష్టపడి పనిచేసే నాయకులకు మంచి పదవులు లభిస్తాయి..





- రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి..
- ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి
- కాంగ్రెస్ సత్తుపల్లి నియోజకవర్గ స్థాయి సమావేశానికి హాజరు..

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 2 (అక్షరంన్యూస్)

సత్తుపల్లి: కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే వారికి కచ్చితంగా మంచి పదవులు లభిస్తాయని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. శుక్రవారం సత్తుపల్లి లోని ఎంఆర్ గార్డెన్ లో నిర్వహించిన సత్తుపల్లి నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథి గా హాజరయ్యారు. సభా ప్రాంగణం వద్ద కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. సభ ప్రారంభానికి ముందు పహాల్గామ్ తీవ్ర వాదుల దాడిలో మృతి చెందిన వారికి మౌనం పాటించారు.

పార్టీ సంస్థాగత నిర్మాణం ఇన్ చార్జ్ నాయిని రాజేందర్ రెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ లతో కలిసి ఎంపీ రఘురాం రెడ్డి ప్రసంగించారు. గ్రామ, మండల స్థాయి నుంచి నాయకులు, కార్యకర్తలు మరింత ఉత్సాహంగా పనిచేయాలని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఆధ్వర్యంలో సంక్షేమ, అభివృద్ధి పాలన నడుస్తోందని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో.. ఆరు గ్యారెంటీల్లో అత్యధికంగా అమలవుతున్నాయని చెప్పారు. నాయకులంతా గ్రామ గ్రామాన ప్రజల చెంతకు మన పథకాలను తీసుకెళ్లాలని కోరారు. బీఆర్ఎస్ గత పదేళ్లలో చేసింది ఏమీ లేదని విమర్శి%శీ%చారు.



కార్యక్రమం లో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, సత్తుపల్లి నియోజకవర్గ ఇన్ చార్జ్ బత్తిని శ్రీనివాస్, కో ఆర్డినేటర్ అనిల్, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్ర శేఖర్, ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్యా, బీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, కిసాన్ సెల్ అధ్యక్షులు శేఖర్ గౌడ్, సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, కల్లూరు చైర్ పర్సన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విపత్తు నష్ట నివారణకు ముందస్తు కార్యాచరణ ప్రణాళిక చేయాలి...

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్.
- అన్ని శాఖల సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలి...




ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 2 (అక్షరంన్యూస్ (

విపత్తుతో ఆస్తి, ప్రాణ నష్టం వాటిల్లకుండా ముందస్తు కార్యాచరణ ప్రణాళికా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పోలీస్ కమీషనర్ సునీల్ దత్ తో కలిసి, విపత్తు నిర్వహణపై రెవెన్యూ, ఇర్రిగేషన్, పంచాయతీ రాజ్, మునిసిపల్ తదితర శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. రాబోయే వర్షాకాలంలో భారీ వర్షాలు, వరదల పట్ల ముందస్తు సన్నద్ధతపై కలెక్టర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విపత్తుల పట్ల ముందస్తు ఏర్పాట్లతో అధికారులు హెడ్ క్వార్టర్స్ లో ఉంటూ, సన్నద్ధంగా ఉండాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ప్రజలకు కష్టం కలగకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. లివర్షాలు వచ్చినప్పుడు ముంపు ప్రాంతాలు, ప్రమాదకర నీటి వనరుల పట్ల ముందస్తుగా మ్యాపింగ్ చేసుకొని తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.లి మండల,మునిసిపాలిటీ స్థాయిలో వారి, వారి పరిధిలో ఎక్కడ ప్రజలకు ఇబ్బందులు కలుగుతాయో గుర్తించి, వాటిని సరిదిద్దాలన్నారు. శిథిలావస్థకు చేరిన ఇండ్లలో ఉన్న వారిని ముందురోజు సురక్షిత ప్రాంతానికి చేర్చాలని, ఇందుకు ప్రతి గ్రామంలో ఒక భవనాన్ని గుర్తించి సిద్ధంగా ఉంచాలన్నారు. ప్రతి మురికికాల్వను ప్రారంభం నుండి తుది వరకు పరిశీలించి, పడ్డ వర్షం బయటకు వెళ్తుందా చూడాలని, లిప్రతి మురికికాల్వకు డిసిల్టింగ్ చేసి, ఎక్కడా నీరు ఆగకుండా వుండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఆపద మిత్ర క్రింద యువతి, యువకులను గుర్తించి విపత్తు నిర్వహణపై శిక్షణ ఇచ్చినట్లు, జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో 139, పట్టణ ప్రాంతాల్లో 161 మంది యువతను ఆపద మిత్ర క్రింద ఎంపిక చేసి 10 రోజుల క్లాస్ రూమ్ శిక్షణ, క్షేత్ర శిక్షణ ఇచ్చి, వైద్య పరీక్షలు చేపట్టి వారికి ఫిట్ నెస్ పరీక్షలు చేసి, జీవిత భీమ చేయించినట్లు తెలిపారు. లిగ్రామ స్థాయి నుండిఅధికారులు, ఆపదమిత్ర, ఫిషర్ మెన్, ఈతగాళ్లతో వాట్సాప్ గ్రూప్ ఏర్పాటుచేసి సమాచారం అందిపుచ్చుకొనేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.లి

ప్రతి గ్రామం/వార్డు లో పోర్టబుల్ మైక్ సెట్ సిద్ధం చేసుకోవాలని, విపత్తు సమయంలో ప్రజలను అప్రమత్తం చేయడానికి వినియోగించేలా ఉంచాలని అన్నారు. ఇది వరకే మైక్ సెట్ ఉన్నచోట, వాటి పనితీరు చూసి, బ్యాటరీ, ప్రత్యామ్నాయ పవర్ సప్లయ్ కి చర్యలు చేపట్టి, ఉపయోగానికి సిద్ధం చేయాలన్నారు. పారిశుధ్య వాహనాల లో సైతం రికార్డు సమాచారం ప్రచారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామం/వార్డ్ వారీగా ప్రభావిత ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలింపుకు పునరావాస కేంద్రాల గుర్తింపు చేసి, కావాల్సిన దుప్పట్లు, తదితర సామాగ్రి సిద్ధం చేయాలన్నారు. ప్రతివారం ఆయా సామాగ్రి పరిస్థితిని తనిఖీ చేయాలని, పాడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ముఖ్యమైన డాక్యుమెంట్లు, విలువైన సామాగ్రిని 15 జూన్ నుండే ప్యాకింగ్ చేసుకొని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే తరలింపుకు సిద్ధంగా ఉంచుకునేలా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు.లి గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ప్రమాదకర మేజర్ రోడ్లను ముందస్తుగా ఆర్టీసీ బస్సులతో బ్లాక్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, పర్యాటకులను ప్రమాదకర ప్రదేశాల్లో ఉండకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామం, మండల వారీగా అనుభవజ్ఞులైన ఫిషర్ మెన్, గజ ఈతగాళ్ల జాబితా ఇవ్వాలని, వీరికి గల పడవలు, తెప్పల వివరాలు పొందుపర్చాలని కలెక్టర్ అన్నారు. లివిపత్తులను ఎదుర్కోవడానికి జూన్ 15 నుండి సెప్టెంబర్ 15 వరకు వీరిని తహశీల్దార్ల ఆధీనంలో ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు.లి ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ దళాలను కలెక్టరేట్ వద్ద సిద్ధంగా ఉంచాలన్నారు. టూరిజం, ఫిషర్ మెన్ ల వద్ద గల పడవలకు తనిఖీలు చేసి, ఇంధనంతో అన్ని రకాలుగా సిద్ధపర్చాలనీ అన్నారు.జిల్లా కేంద్రాల్లో 1077 నెంబర్ తో కంట్రోల్ రూమ్ పనిచేస్తుందని, ఇందుకై సమర్థ సూపరింటెండెంట్ ని బాధ్యునిగా చేసి, కావాల్సిన అధికారులను నియమించాలన్నారు.లి మండల కేంద్రాల్లో ల్యాండ్ లైన్ ఫోన్లను క్రియాశీలం చేసి, కంట్రోల్ రూం ల ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ, గత అనుభవం దృష్ట్యా ఏం జరిగింది, ఏం చేసాం, ఏం చేయాలనే ఆలోచన చేయాలన్నారు. ప్రతి శాఖ నుండి విపత్తు నిర్వహణకు ఒక నోడల్ అధికారిని నియమించాలన్నారు. స్థానిక అధికారులు, నాయకులకు అవగాహన కల్పించి, అత్యవసర సమయాల్లో ప్రజలకు చేసే సేవల్లో అంతరాయం కలగకుండా చూడాలన్నారు. లిలోతట్టు ప్రాంతాలను గుర్తించి, ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు.లి పోలీస్ శాఖ నుండి విపత్తు ఎదుర్కోవడానికి టీములను సిద్ధం చేసి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. పోయిన సంవత్సరం ఉహించకుండా వరదలు వచ్చాయని, ఈసారి ముందస్తుగా పటిష్ట కార్యాచరణతో ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని పోలీసు కమీషనర్ అన్నారు. సమావేశంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ డిఆర్ఎఫ్ టీములను డివిజన్ల వారిగా విభజించి సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు.లినాలా/డ్రెయిన్ల క్లియర్ కు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.లి గత వరదల నుండి ఎంతో నేర్చుకున్నట్లు, నష్టం జరగకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు చేపట్టనున్నట్లు తెలిపారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ శిథిలావస్థలో ఉన్న అంగన్వాడీ, ప్రభుత్వ భవనాలను గుర్తించి, ప్రత్యామ్నాయ భవనాల్లోకి ముందస్తుగా మార్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. లిసంక్షేమ వసతి గృహాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో కంప్యూటర్లు, విలువైన సామాగ్రి, రికార్డు పాడవకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని అన్నారు.లి విలువైన అసెట్స్ ను గుర్తించి అవగాహన కల్పించి, వాహనాలకు లాగా భీమా చేయించడానికి చర్యలు చేపట్టాలన్నారు. అవసరమైన చోట ఇన్సూరెన్స్ శిబిరాలు నిర్వహించాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ నీటి వనరుల తనిఖీలు చేపట్టి, వాటి కాల్వలు, కట్టల పటిష్టతను చూడాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పి సిఇఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో కారుణ్య నియామకాలు..లబ్ధిదారులకు నియామక పత్రాలు అందజేసిన.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 2 (అక్షరంన్యూస్)

ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలులో భాగంగా.. ప్రజా పాలనలో సింగరేణి హామీలు అమలు చేస్తున్నాం.సింగరేణి కారుణ్య నియామకాల వయో పరిమితిని 35 ఏళ్ల నుంచి 40 ఏళ్లకు పెంచడంతో పాటు లబ్ధి దారులకు నియామక పత్రాలు అందిస్తున్నాం . వయోపరిమితి పెరిగిన వాళ్లకు కారుణ్య నియామకాలలో అన్యాయం, జాప్యం జరుగుతోంది. ఈ సమస్యను మేము సానుభూతితో మానవీయంగా ఆలోచించి వయోపరిమితి పెంచి ఈ ఉద్యోగాలు ఇస్తున్నాం.ప్రపంచం మొత్తం వేగవంతమైన మార్పు దిశగా కదులుతోంది, సింగరేణి కూడా ఆధునీకరణ చెందుతోంది.ఈ కార్యక్రమంలో సింగరేణి సిఎం డి బలరాం నాయక్,ఇతర సింగరేణి కార్మిక సంఘాల నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## గంజాయిని చకచక్యంగా పట్టుకున్న పలువురు పోలీస్ అధికారులకు రివార్డులు





ఓదెల/ పెద్దపల్లి మే 02(అక్షరం న్యూస్) 4,80,000 విలువగల గంజాయిని చకచక్యంగా పట్టుకున్న పలువురికి రివార్డు అందించిన ఏసిపి గజ్జి కృష్ణ యాదవ్. రివార్డులు అందుకున్న ఎస్సై దీకొండ రమేష్ ఏఎస్ఐ రత్నాకర్ పీసీ రాజేందర్ మరియు పోలీస్ సిబ్బంది ఈ సందర్భంగా ఏసిపి గజ్జి కృష్ణ యాదవ్ మాట్లాడుతూ పోత్కపల్లి పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు ఎస్సై దీకొండ రమేష్ ఆధ్వర్యంలో చాలా చక్కటి టీం వర్క్ తో అనేక ఆర్థిక నేరాలను అరికట్టడంలో సక్సెస్ అవుతున్నారని ఇలాంటి అధికారులు ఉండడం చాలా గర్వకారణం అని అదేవిధంగా ఈ పోలీస్ స్టేషన్కు ఇలాంటి పోలీస్ అధికారులతో ఎంతో పేరు ప్రఖ్యాతలు రావడం జరుగుతుందని ఈ పోలీస్ స్టేషన్ పరిధిలో గల వివిధ రకాల ఆర్థిక నేరాలను పాల్పడుతున్న వారి వివరాలను సేకరిస్తూ చాకచక్యంగా పట్టుకొని డిపార్ట్మెంట్ కి ఒక దిక్సూచిగా నిలుస్తున్నారని అలాంటి వ్యక్తులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇలానే మంచి టీం వర్క్ చేసి ఆర్థిక నేరాలు జరగకుండా కట్టితిట్టమైన ఏర్పాట్లు చేయాలని ఏసిపి గజ్జి కృష్ణ యాదవ్ కోరారు అదేవిధంగా ఎన్నో ఏళ్ల నుంచి ఇదే పోలీస్ స్టేషన్లో డ్రైవర్గా పనిచేస్తున్న వంశీ కి కూడా రివార్డు అందించారు ఎన్నో ఏళ్ల నుంచి ఇదే పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న వ్యక్తిని ప్రతి విషయంలో యాక్టివ్ గా పని చేస్తూ చురుకుగా డిపార్ట్మెంట్ కు సహకరిస్తున్నాడని అభినందించారు


## పులి కనకదుర్గయ్య కు నివాళులు అర్పించిన.. ఎంపీ రఘురామిరెడ్డి, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 2 /తల్లాడ (అక్షరంన్యూస్)

వైరా ప్రజాపక్షం రిపోర్టర్ పులి కృష్ణార్జున్ రావు తండ్రి పులి కనకదుర్గయ్య మరణించిన విషయం తెలుసుకున్న ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసాయం రఘురామిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా ఇన్చార్జి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పూవాళ్ళ దుర్గాప్రసాద్ తల్లాడ మండలం రామచంద్రపురం గ్రామం వెళ్లి పులి కనకదుర్గ చిత్రపటం వద్ద పూలమాల వేసి నివాలి అర్పించారు .అనంతరం ఎంపీ రఘురామిరెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గాప్రసాద్ పులికృష్ణార్జును పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయల రాము,గుజ్జులపూడి చింటూ, గోపి గౌడ్, తదితరులు ఉన్నారు

# బాకాసుర రెస్టారెంట్ పోస్టర్ విడుదల




కొన్ని రోజులుగా కమెడియన్ ప్రవీణ్ రెస్టారంట్‌ను ప్రారంభించనున్నారనే వార్త సోషల్ మీడియాలో తెగ వైరల్‌గా మారింది. అయితే ఇదంతా ఓ సినిమా కోసమేనని క్లారిటీ వచ్చేసింది. ఆయన ఏ బిజినెస్ ప్రారంభించడం లేదు. అది సినిమా పేరు మాత్రమే. ఈ విషయాన్ని తెలుపుతూ 'బకాసుర రెస్టారెంట్' ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను పంచుకున్నారు. కమెడియన్ ప్రవీణ్, వైవా హర్ష ప్రధాన పాత్రల్లో నటిస్తోన్న చిత్రం 'బకాసుర రెస్టారెంట్'. శుక్రవారం ఈ సినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. కృష్ణభగవాన్, షైనింగ్ ఫణి, కేజీఎఫ్ గరుడరామ్, ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. ఎస్‌జే శివ దర్శకుడిగా పరిచయం కాబోతున్న ఈ చిత్రం ఎస్‌జే మూవీస్ పతాకంపై రానుంది. ఈ సినిమా గురించి దర్శకుడు మాట్లాడుతూ.. హంగర్ కామెడీ ఎంటర్-టైనర్‌గా ఈ చిత్రం రానుందన్నారు. ప్రవీణ్ కెరీర్‌లోనే గుర్తుండిపోయే చిత్రమవుతుందన్నారు. కొత్తదనం కోరుకునే ప్రేక్షకులకు ఈ సినిమా కచ్చితంగా నచ్చుతుందన్నారు.

# హిట్ టాక్ దక్కించుకున్న రైడ్-2




ఇటీవలి కాలంలో బాలీవుడ్ చిత్రాలు పెద్దగా సక్సెస్ సాధించింది లేదు. ఖాన్ హీరోల సినిమాలకి కూడా ఆదరణ దక్కడం లేదు. దాంతో బాలీవుడ్ పని ఖతమైనట్టే అని అందరు అనుకుంటున్నారు. కాని ఇప్పుడు సీనియర్ హీరో అజయ్ దేవగణ్.. బాలీవుడ్‌కి ఊపిరి పోసాడు. ఆయన నటించిన రైడ్ 2 చిత్రం మంచి హిట్ టాక్ దక్కించుకోగా, తొలి రోజు బాక్సాఫీస్ దగ్గర భారీ వసూళ్లే రాబట్టింది. అజయ్ దేవగన్, రితేష్ దేశ్‌ముఖ్ నటించిన రైడ్ 2 చిత్రం మొదటి రోజు 18.25 కోట్ల వసూళ్లు సాధించింది. రైడ్ 2 మూవీ 2018లో వచ్చిన రైడ్‌కి సీక్వెల్ గా రూపొందింది. రైడ్ 2 చిత్రం ఐటీ- రైడ్స్ ప్రధానంగా తెరకెక్కగా, ఇందులో సౌరభ్ శుక్లా విలన్ పాత్ర పోషించారు. అదే సమయంలో, రైడ్ 2లో రితేష్ దేశ్‌ముఖ్ విలన్ పాత్రలో నటించారు. దర్శకుడు రాజ్‌కుమార్ గుప్తా రైడ్ 2 చిత్రాన్ని 48 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కించగా, ఈ చిత్రానికి భూషణ్ కుమార్, అభిషేక్ పాఠక్, కృష్ణ కుమార్ నిర్మాతలుగా వ్యవహరించారు. వాణీ కపూర్, రజత్ కపూర్, సౌరభ్ శుక్లా, సుప్రియా పాఠక్, అమిత్ సైల్, యశ్‌పాల్ శర్మ, గోవింద్ నామ్‌దేవ్, బ్రిజేంద్ర కాలా ప్రధాన పాత్రల్లో నటించారు. తొలి రోజు ఈ చిత్రం మంచి వసూళ్లే రాబట్టగా, వారాంతంలో మరిన్ని వసూళ్లు రాబడుతుందని అంటున్నారు. రైడ్ 2 జోరు చూస్తుంటే మొదటి వారాంతంలోనే బ్రేక్ ఈవెన్ అవుతుందనే ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. బాలీవుడ్ సినిమా ఇటీ-వల బాక్సాఫీసు వద్ద స్ట్రగుల్ అవుతున్న నేపథ్యంలో రైడ్ 2 చిత్రం ఊపు తెచ్చేలా కనిపిస్తుంది. రైడ్ 2 సినిమాకు ఏకపక్షంగా హిట్ టాక్ రావడంతో నార్త్ ఇండియాలో ప్రేక్షకుల సానుకూలంగా స్పందించారు. ఓవర్సీస్‌లో ఈ సినిమా 5 కోట్ల మేర వసూళ్లు సాధించవచ్చు అని ట్రేడ్ వర్గాలు వెల్లడించాయి. దాంతో ఈ సినిమా తొలి రోజు 20 నుంచి 22 కోట్ల మధ్య కలెక్షన్లు రాబట్టినట్టు-అర్థమవుతుంది.

# పంట మార్పిడి విధానంతో అకాల వర్షాల నష్టాలను తగ్గించవచ్చు...





- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార,
- చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు
- రైతులు ఆయిల్ పామ్ వంటి లాభసాటి పంటలను సాగు చేయాలి..
- ఈదురు గాలులు, అకాల వర్షాలతో దెబ్బతిన్న బొప్పాయి తోటలను పరిశీలించిన మంత్రి తుమ్మల



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మే 2 (అక్షరంన్యూస్)

పంట మార్పిడి విధానంతో అకాల వర్షాల నష్టాలను తగ్గించవచ్చని, అకాల వర్షాల వల్ల దెబ్బతినని ఆయిల్ పామ్ వంటి లాభాసాటి పంటను రైతులు సాగు చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

రఘునాధపాలెం మండలం సూర్య తండాలో గురువారం నాటి అకాల వర్షం, తీవ్రమైన గాలులకు దెబ్బతిన్న బొప్పాయి తోటలను, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ లతో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికే 25 వేల ఎకరాలలో పంట నష్టం జరిగిందని, గత రెండు, మూడు రోజులుగా కురిసిన రాళ్ల వాన, అకాల వర్షాల వల్ల నష్టపోయిన పంటలపై కలెక్టర్లు నివేదికలు పంపారని మంత్రి తెలిపారు.

ఈదురు గాలులు, అకాల వర్షాలతో దెబ్బతిన్న బొప్పాయి తోటలను పరిశీలించిన మంత్రి తుమ్మల.

పంట మార్పిడి విధానంతో అకాల వర్షాల నష్టాలను తగ్గించవచ్చని, అకాల వర్షాల వల్ల దెబ్బతినని ఆయిల్ పామ్ వంటి లాభాసాటి పంటను రైతులు సాగు చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. ఈ సందర్భంగా లిమంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూలి అకాల వర్షాల కారణంగా తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికే 25 వేల ఎకరాలలో పంట నష్టం జరిగిందని, గత రెండు, మూడు రోజులుగా కురిసిన రాళ్ల వాన, అకాల వర్షాల వల్ల నష్టపోయిన పంటలపై కలెక్టర్లు నివేదికలు పంపారని మంత్రి తెలిపారు.

అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులకు తాత్కాలిక సహాయం అందిస్తూ, ఏప్రిల్, మే నెలలో వచ్చే రాళ్ళ వానలకు పంట నష్టపోకుండా ఉండాలంటే ఆ కాలంలో తగిన పంటలు సాగు చేయాలని మంత్రి తెలిపారు. బొప్పాయి, మిర్చి, మొక్కజొన్న వంటి పంటలు నష్టపోతున్నాయని, ప్రభుత్వం అందించే పరిహారం సరిపోవడం లేదని, రైతు నష్టపోకుండా ఉండాలంటే పంట కాలం, పంటలు మార్చుకోవాలని మంత్రి సూచించారు.

ఆయిల్ పామ్ వేసిన రైతులు అకాల వర్షాలతో నష్టపోవడం లేదని, రైతులందరూ ఆలోచన చేసి లాభసాటి పంటలు సాగు చేయాలని అన్నారు. పంట మార్పిడి విధానం తప్పనిసరిగా అమలు చేయాలని అన్నారు. నష్టం జరిగిన రైతులకు తాత్కాలికంగా ప్రభుత్వం తరఫున సహాయం అందిస్తామని, భవిష్యత్తులో ఇటువంటి నష్టాలు జరగకుండా చూసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన అధికారి ఎం.వి. మధుసూదన్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రాళ్ళ వానలకు పంట నష్టపోకుండా ఉండాలంటే ఆ కాలంలో తగిన పంటలు సాగు చేయాలని మంత్రి తెలిపారు. బొప్పాయి, మిర్చి, మొక్కజొన్న వంటి పంటలు నష్టపోతున్నాయని, ప్రభుత్వం అందించే పరిహారం సరిపోవడం లేదని, రైతు నష్టపోకుండా ఉండాలంటే పంట కాలం, పంటలు మార్చుకోవాలని మంత్రి సూచించారు.

ఆయిల్ పామ్ వేసిన రైతులు అకాల వర్షాలతో నష్టపోవడం లేదని, రైతులందరూ ఆలోచన చేసి లాభసాటి పంటలు సాగు చేయాలని అన్నారు. పంట మార్పిడి విధానం తప్పనిసరిగా అమలు చేయాలని అన్నారు. నష్టం జరిగిన రైతులకు తాత్కాలికంగా ప్రభుత్వం తరఫున సహాయం అందిస్తామని, భవిష్యత్తులో ఇటువంటి నష్టాలు జరగకుండా చూసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన అధికారి ఎం.వి. మధుసూదన్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బారీ ఎత్తున గంజాయి స్వాధీనం ఆరుగురు వ్యక్తుల అరెస్టు

ఓదెల పెద్దపల్లి మే 02అక్షరం న్యూస్

పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిది లో గంజాయి అమ్మకం దారుల పట్టివేతగంజాయి పండించిన, తరలించినా, అమ్మిన సేవించిన వారి పైన కఠిన చర్యలు తప్పవు- డీసీపీ కరుణాకర్ ఈ సందర్భంగా

పోత్కపల్లి పోలీస్ స్టేషన్ లో విలేఖరుల సమావేశంలో డిసీపీ పి కరుణాకర్ కేసు వివరాలను వెల్లడించారు. పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గుట్టు గా అమ్ముచున్న గంజాయి ముఠాను పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ మరియు సిబ్బంది చాకచక్యంగా పట్టుకున్నారు.. పోత్కపల్లి రైల్వే స్టేషన్ లో అనుమానస్పదంగా తిరుగుచున్న వ్యక్తులను పట్టుకొని ని విచారించగా గంజాయి అమ్మడానికి వచ్చినట్టు తెలియ చేయగా నిందితుల వద్ద ఉన్న గంజాయిని చూపించగా అది 9.664 కిలోల ఎండు గంజాయి గా ఉంది, అట్టి గంజాయిని మరియు ఒక మోటార్ సైకిల్, రెండు మొబైల్ ఫోన్ లు స్వాధీనం చేసుకుని ఆరుగురు నిందితులపై కేసు నమోదు చేసినట్లు డిసిపి పి. కరుణాకర్ అన్నారు ఈ సందర్భంగా .పట్టుబడిన నిందితుల వివరాలు:-ఎ 1. జాడి కిరణ్ గ్రామం.ముర్మూర్, అంతర్గాం మండలం.

ఎ 2. జాడి ప్రకాష్ గ్రామం.ముర్మూర్, అంతర్గాం మండలం.ఎ 3. గుజ్జుల సాయి తేజ, గ్రామం. ద్వారకా నగర్ , గోదావరిఖని.

ఎ 4. కొమురవెల్లి పవన్ , గ్రామం. రామగుండం.

ఎ 5. ఇందిబెల్లి సందీప్ గ్రామం. అంతార్గాం.

ఎ 6. లింగన్నపేట విష్ణువర్ధన్ గ్రామం.ముర్మూర్, అంతర్గాం మండలం. మరియు

పరారిలో ఉన్న నిందితులు ఎ 7. ఖేల కుమార్, గ్రామం. ఉరుమనుర్ , కలిమేల , ఒడిస్స రాష్ట్రము.

స్వాధీనం చేసుకున్న గంజాయి దాదాపు9.664 కిలోల పట్టుకున్న గంజాయి విలువ రు.4,80,000/- . ఒక మోటార్ సైకిల్, రెండు మొబైల్ ఫోన్ లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు పట్టుకున్న గంజాయిని డిప్యూటీ తాసిల్దార్ బాలసాని శ్రీనివాస్.





రెవిన్యూ ఇన్స్పెక్టర్ మహేష్ జూనియర్ అసిస్టెంట్ అనిల్ కుమార్ ఫోటోగ్రాఫర్ ఇరుకుల వీరేశం ఏఎస్ఐ రత్నాకర్ హెచ్ సి జి కిషన్ పిసి రాజేందర్ సతీష్ ల సమక్షంలో పంచనామ నియమించారని అన్నారు యువకులు ఈజీ మనీ కోసం అమాయకుల ప్రాణాలతో చెలగాటం వాడుతున్నారని గంజాయి మహమ్మారి బారినపడి ఎంతో విద్యార్థులు జీవితాలను నాశనం చేసుకుంటున్నారని మత్తు కు అలవాటు పడి ఆర్థిక నేరాలకు పాల్పడుతున్నారని ఇలాంటి వ్యక్తులు ఎక్కడ కనబడ్డ విక్రయించిన పోలీసు వారికి సమాచారం అందించాలని అన్నారు అదేవిధంగా ఆర్థిక నేరాలకు చేస్తున్న పలువురిని చకచక్యంగా పట్టుకున్నందుకు ఎస్సై దీకొండ రమేష్ మరియు పోలీస్ సిబ్బందిని అభినందిస్తూ వారికి రివార్డు అందజేశారు ఈ కార్యక్రమంలో డిసిపి పి కరుణాకర్ ఏసిపి గజ్జి కృష్ణ యాదవ్ సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి ఎస్సై దీకొండ రమేష్ ఏఎస్ఐ రత్నాకర్ జి కిషన్ పిసి రాజేందర్ సతీష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## రెండు ఓటిటిల్లోకి ఓదెల-2 మూవీ




ఇటీవల విడుదలైన 'ఓదెల 2' మూవీ ఓటిటిలోకి వచ్చేసింది. తమన్నాతో పాటు హెబ్బాపటేల్, వశిష్ట ఎన్ సింహా, మురళీ శర్మ కీలక పాత్రలు పోషించిన ఈ మూవీకి డైరెక్టర్ సంపత్ నంది కథను అందించాడు. ఈ మూవీకి అశోక్ తేజ దర్శకత్వం వహించాడు. ప్రేతాత్మకు, నాగసాధువుకు మధ్య పోరాటం నేపథ్యంలో సంపత్ నంది ఈ కథను రాసుకున్నారు. ఈ నెల 17న రిలీజైన ఈ మూవీ లో ప్రతి ఒక సీన్ డైలాగ్.. భయనకం గానే ఉన్నాయి. ప్రేక్షకులు కూడా బాగా ఎంజాయ్ చేశారు. ముఖ్యంగా తమన్నా ఎంట్రీ ఇచ్చిన తర్వాత కథలో కొంత వైవిధ్యం కనిపిస్తుంది. మునుపెన్నడూ చూడని విధంగా తమన్న తనలోని కొత్త కోణాని చూపించింది. మొదటి భాగంలో కొంత అడల్ట్ కనిపించినప్పటికి.. ఈ రెండో భాగం మాత్రం చాలా డీసెంట్‌గా తీశాడు. కానీ కొంత మంది రొటీన్ స్టోరీలైన్‌తో పాటు ప్రేతాత్మతో నాగసాధువు పోరాటాన్ని పవర్‌ఫుల్‌గా చూపించలేకపోయాడు డైరెక్టర్ అంటూ కామెంట్స్ వినిపించాయి. అయినప్పటికి నాగసాధువుగా తమన్నా యాక్టింగ్‌కు మాత్రం ప్రశంసలు దక్కాయి. ఇక తాజా సమాచారం ప్రకారం ఈ మూవీ క్షి రిలీజ్ కు సిద్ధం అయింది. ఓదెల 2 మూవీ డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ అమెజాన్ ప్రైమ్ వీడియో సొంతం చేసుకున్నది. ఈ నెల 16 నుంచి మూవీ స్ట్రీమింగ్ కానున్నట్లు-సమాచారం. దీని గురించి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. అయితే అమెజాన్ ప్రైమ్‌తో పాటు- ఆహా ఓటీటీలోనూ ఓదెల 2 మూవీ స్ట్రీమింగ్ కానుంది. దీని గురించి అధికారికంగా ప్రకటన రావాల్సి ఉంది.

## స్పిరిట్ కోసం వంగా ముమ్మర యత్నాలు




ప్రభాస్ నటించబోయే సినిమాలలో సందీప్ రెడ్డి వంగాతో చేస్తున్న స్పిరిట్ కోసం అభిమానులు ఎదురు చేస్తున్నారు. ఇప్పటికే దర్శకుడు సందీప్ రెడ్డి వంగ ప్రీ ప్రొడక్షన్ వర్క్‌తో బిజీగా ఉన్నాడు. ప్రస్తుతం కొత్త నటీనటులను ఫైనల్ చేసే పనిలో ఉన్నాడు. మరోవైపు ప్రభాస్ ఫౌజీ. రాజసాబ్ షూటింగ్స్ పూర్తి చేసేలా జెట్ స్పీడ్‌లో ఉన్నాడు. వీలైనంత త్వరగా స్పిరిట్‌ను సెట్స్ పైకి తీసుకెళ్లేలా ప్లాన్ చేస్తున్నాడు వంగా .ఈ సినిమాలో ఫస్ట్ టైం పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా కనిపించబోతున్నాడు ప్రభాస్. కానీ ఇప్పుడు ఈ సినిమాపై రకరకలా ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ప్రభాస్ ముందుగా రాజాసాబ్, ఫౌజీ సినిమాలను ఫినిష్ చేసి ఆ తర్వాత ప్రశాంత్ వర్మ సినిమా స్టార్ట్ చేస్తాడని ఆ వెంటనే నాగ్ అశ్విన్ డైరెక్షన్ లో కల్కి 2 చేసి లైన్ లోనే సలార్ 2 ను కూడా చేసేలా ప్లానింగ్ జరుగుతోందట. ఇవన్నీ ఫినిష్ అయ్యాకే సందీప్ రెడ్డి వంగతో స్పిరిట్ ఉంటుందని టాక్ నడుస్తోంది. అయితే ఇవన్నీ ఫేక్ అని విశ్వసనీయ సమాచారం. సందీప్ రెడ్డి వంగా మరే ఇతర సినిమాలు చెయట్లేదు. ఇటీవల ఆయన కథ చెప్పడానికి రెండుసార్లు చెన్నైకి వెళ్లి విజయ్ సేతుపతితో చర్చించారు. ప్రస్తుతం సేతుపతి గ్రీన్ సిగ్నల్ కోసం సందీప్ ఎదురు చూస్తున్నారు. అలాగే ఈ సినిమాకు సంబంధించి మ్యూజిక్ సిట్టింగ్ చాలా కాలం క్రితం ప్రారంభమయ్యాయి. మరోవైపు లొకేషన్స్ వేటకూడా కొనసాగిస్తున్నాడు సందీప్. అందులో భాగాంగానే 4 స్థానాలను ఖరారు చేశారని కూడా తెలిపారు.

# నటనకు గుడ్‌బై చెప్పేస్తానేమో: అజిత్




కోలీవుడ్ స్టార్ హీరో, పద్మ భూషణ్ అజిత్ కుమార్ తెలుగు ప్రేక్షకులకి కూడా చాలా సుపరిచితం. ఆయన నటించిన చాలా సినిమాలు తెలుగులో రిలీజై ప్రేక్షకులని ఎంతగానో అలరించాయి. ఇటీవల అజిత్ సినిమాల కన్నా కూడా మోటార్ రేసింగ్ పై ఎక్కువగా దృష్టి సారించాడు. మోటర్ రేసింగ్‌లో తల ఎన్నిసార్లు గాయపడ్డా కూడా దానిని వీడడం లేదు. అయితే తాజాగా ఆయన ఇచ్చిన స్టేట్‌మెంట్ ఇప్పుడు అభిమానుల్లో ఆందోళన కలిగిస్తుంది. ఆంగ్ల మీడియాతో మాట్లాడుతూ.. నేను ఎప్పుడు నటన నుండి వైదొలుగుతానో తెలియదు. బలవంతంగా వీడాల్సి రావచ్చు. నేను ఏ విషయాన్నైన కూడా తేలికగా తీసుకోకూడదు అనుకుంటు-న్నా. ప్రేక్షకులు నా నటన గురించి ఫిర్యాదు చేస్తారేమో, అప్పుడు వైదొగలగక తప్పదు. ఒకవేళ నన్ను అంతా ఆదరిస్తున్నప్పుడే తప్పుకుంటానేమో. జీవితం చాలా విలువైనది. నేను నా కెరీర్‌లో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నాను. నా స్నేహితులు క్యాన్సర్‌తో పోరాడుతున్నారు. అలాంటి వారిని చూసినప్పుడు జీవితం విలువ ఏంటో అర్ధమవుతుంది. సమయాన్ని వృధా చేయకుండా నా లైఫ్‌లోని ప్రతిక్షణాన్ని ఆస్వాదించాలని అనుకుంటున్నా అని అజిత్ అన్నారు. తాను యాక్సిడెంటల్ స్టార్ అని అన్నాడు. రంగుల ప్రపంచంలో భాగం కావాలని తాను ఎప్పుడూ ఎ÷-లాన్ చేసుకోలేదని అనుకోకుండా నటు-డయ్యానంటూ అజిత్ అన్నారు. నటనపై ఎప్పుడు దృష్టి పెట్టలేదు. యాక్సిడెంటల్ స్టార్‌ని నేను. స్కూల్ చదువుల తర్వాత ఆటోమొబైల్ రంగంలో పని చేసాను??? అని అజిత్ తెలిపారు. 18 ఏళ్లు ఉన్నపుడు రేసింగ్ స్టార్ట్ చేశాను. రేసింగ్ ఖర్చుతో కూడుకున్న పని అవ్వటంతో మా అమ్మానాన్నలు ఆర్థికంగా నాకు అంతగా సపోర్ట్ చేయలేకపోయారు. అయిన నేను వెనక్కి తగ్గలేదు. ఓ రోజు నేను రేస్ ట్రాకులో ఉండగా.. మోడల్ కోఆర్డినేటర్ నా దగ్గరకు వచ్చి మోడలింగ్‌లో ఆసక్తి ఉంటే తనను కలవమని ఓ కార్డ్ ఇచ్చి వెళ్లాడు. రేసింగ్ కోసం డబ్బులు వస్తాయి కాబట్టి ఓకే చెప్పాను. మోడలింగ్‌లో వచ్చిన డబ్బుల్ని రేసింగ్ కోసం వాడేవాడిని. ఓ సారి తెలుగు సినిమా ఆడిషన్‌కు కాల్ రాగా, నాకు తెలుగు రాదు కాబట్టి నేర్చుకున్నా. మా కుటు-ంబానికి సినిమాలతో అస్సలు సంబంధం లేదు కాబట్టి వారు భయపడ్డారు. వారికి నచ్చజెప్పి సినిమాల్లోకి వెళ్లా. వ్యాపారంలో బాగా దెబ్బతినటం వల్ల నేను సినిమాల్లోకి వచ్చాను.. నా యాస కారణంగా కూడా చాలా విమర్శలు కూడా ఎదుర్కొన్నాను. పట్టు-దలతో అన్నిటిపై పట్టు- సాధించాను. సినిమాల విషయంలో ఎంతో నిజాయితీగా ఉన్నాను అంటూ అజిత్ పేర్కొన్నారు.



# పద్మనాభస్వామి ఆలయం చుట్టూ జటాధర

టాలీవుడ్ స్టార్ హీరో సుధీర్ బాబు నటిస్తున్న పాథలాజికల్, నేచురల్ థ్రిల్లర్ మూవీ 'జటాధర'. వెంకట్ కల్యాణ్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో రైన్ అంజలి, శిల్పా శిరోడ్కర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. జీ స్టూడియో సమర్పణలో కె.ఆర్. బన్సాల్, ప్రేరణ అరోరా సంయుక్తంగా మూవీని నిర్మిస్తు న్నారు. అనంత పద్మనాభ స్వామి ఆలయం కథాంశంతో మైథలాజికల్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమాతో.. బాలీవుడ్ బ్యూటీ-సోనాక్షి సిన్హా టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇవ్వబోతుంది. ఈ మూవీలో పవర్ ఫుల్ రోల్‌లో ఆమె కనిపించబోతున్నట్లు ఆమె లుక్ చూస్తే తెలుస్తోంది. అయితే తాజాగా ఈ మూవీకి సంబంధించి తాజాగా ఓ వార్త వైరల్ అవుతుంది.. ఇక ఈ సినిమాలో విలన్ గా రోహిత్ పాఠక్ నటిస్తున్నాడు. 'ఖాకీ', 'సీటీ-మార్','సీతా రామం', 'వీర సింహారెడ్డి', 'వాల్తేరు వీరయ్య' వంటి హిట్ సినిమాల్లో తన విలనిజంతో ఆకట్టుకుని తెలుగులో బాగా పాపులర్ అయ్యాడు. ప్రస్తుతం ప్రభాస్ నటిస్తున్న 'ది రాజా సాబ్' సినిమాలో కూడా ఓ విలన్ గా నటిస్తున్నాడు. అయితే తాజా సమాచారం ప్రకారం 'జటాధర' లో రోహిత్ కి భార్య పాత్రలో మహేష్ బాబు మరదలు శిల్పా శిరోద్కర్ కనిపించనుందట. ఈమె రోల్ కూడా చాలా పవర్ఫుల్‌గా ఉంటుందని సమాచారం. త్వరలోనే ఆమె పాత్రకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్ ను కూడా వదిలే అవకాశం ఉంది.




# ప్లేఆఫ్స్‌కు చేరువగా గుజరాత్ టైటాన్స్

**- 38 పరుగుల తేడాతో హైదరాబాద్ ఓటమి**

**- రాణించిన గిల్, బట్లర్**

**- నేడు చెన్నైతో బెంగళూరు 'ఢీ'**

అహ్మదాబాద్, మే 2: ఐపీఎల్ 18వ సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ ప్లేఆఫ్స్‌కు మరింత చేరువైంది. శుక్రవారం అహ్మదాబాద్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ 38 పరుగుల తేడాతో సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై ఘన విజయాన్ని సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన గుజరాత్ టైటాన్స్ 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 224 పరుగుల భారీ స్కోరు చేసింది. కెప్టెన్ శుబ్‌మన్ గిల్ (38 బంతుల్లో 76), జాస్ బట్లర్ (37 బంతుల్లో 64) విధ్వంసకర ఇన్నింగ్స్‌లతో అలరించారు. ఓపెనర్ సాయి సుదర్శన్ (48) మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. హైదరాబాద్ బౌలర్లలో ఉనాద్కట్ 3 వికెట్లు పడగొట్టాడు. అనంతరం ఛేదనకు దిగిన సన్‌రైజర్స్ హైదరాబాద్ 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 186 పరుగులు చేసింది. అభిషేక్ శర్మ (74) టాప్ స్కోరర్‌గా నిలవగా..



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609

# లారీ కింద పడి గ్రామపంచాయతీ కార్మికుడు మృతి



**పెద్దపల్లి రూరల్ మే 2 అక్షరం న్యూస్**
పెద్దపల్లి మండలం సబ్బితం గ్రామం వద్ద ప్రమాదం జరిగింది సైకిల్ పై వెళున్న గ్రామపంచాయతీ సపాయి కార్మికుడు ఎడెల్లి నరసయ్య (46 )లారీ టైర్ల కింద పడి ప్రమాదవశాస్తు మృతి చెందాడు. పూర్తి వివరాలు తెలియాల్సింది సంఘటన స్థలానికి చేరుకున్న బసంత్ నగర్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## డిఎంహెచ్ఓపై దౌర్జన్యం చేసిన

# వైద్యులపై కేసులు పెట్టాలి



**పెద్దపల్లి టౌన్ మే 02 అక్షరం న్యూస్**
జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి విధులకు ఆటంకం కలిగించి భయభ్రాంతులకు గురిచేసిన గోదావరిఖని మమత హాస్పిటల్ యజమాన్యం, వైద్యులు,సిబ్బందిపై కేసులు నమోదు చేయాలని ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య డిమాండ్ చేశారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత నెల 26న జిల్లా వైద్యాధికారి డా. జి. అన్న ప్రసన్న కుమారి విధి నిర్వహాణలో బాగంగా గోదావరిఖని మమత హాస్పిటల్ తనిఖీ చేయాగా అందులో అనుమతిలేని అల్ట్రాసౌండ్ స్కానింగ్ మిషన్ ను గుర్తించారని తెలిపారు. చట్ట ప్రకారం ప్రభుత్వ అనుమతి లేకుండా స్కానింగ్ మిషన్ కలిగి ఉండడం నేరమని తన విధి ప్రకారం చర్యలు తీసుకొనుచుండగా వైద్యులు నాగిరెడ్డి, రాజశేఖర్ రెడ్డి అడ్డుపడ్డారని అన్నారు. డిఎంహెచ్ఓ డాక్టర్ అన్న ప్రసన్న కుమారిని నానా విధాలుగా బెదిరించిన డాక్టర్లపై తక్షణమే కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నాయకుడు మహాంకాళి స్వామి, అతని అనుచరులు, హాస్పిటల్ యజమాన్యం, రిసెప్షనిస్ట్ ఆనంద్ ద్వారా అధికారినిపై పెట్టిన అక్రమ కేసులు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మాజీ ఎంపిటీసీ, పెద్దపల్లి అంబేద్కర్ సంఘం జిల్లా కన్వీనర్ సంకంపల్లి లక్ష్మయ్య, కట్కూరి సందీప్, కొంకటి లింగమూర్తి, పెద్దపల్లి, సుల్తానాబాద్ మండలాల కన్వీనర్లు బుసెల్లి నారాయణ, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు

# హిందువులంతా ఏకతాటిపై ఉండాలి

- బిజెపి మండల అధ్యక్షుడు లక్ష్మణ్
- బందుకు మద్దతు తెలిపిన వ్యాపారస్తులకు కృతజ్ఞతలు



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మే 02 అక్షరం న్యూస్:**
హిందువులలో ఐక్యత భావం పెంపొంది హిందువులంతా ఏకతాటిపై ఉండాలని రామగిరి మండల బిజెపి అధ్యక్షుడు కొండు లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం కాశ్మీర్ పహల్గాం లో హిందువులపై జరిగిన దాడిని ఖండిస్తూ రామగిరి మండలంలో బీజేపీ రామగిరి మండల శాఖ, హిందూ పరిషత్ మండలంలో బంద్ కీ పిలుపునివ్వగా రామగిరి పట్టణం లోని మరియు వివిధ గ్రామాల్లో అన్ని రకాల వ్యాపారస్థులు స్వచ్ఛందంగా తమ దుకాణాలను మూసివేసి ఈ బందుకు సంపూర్ణ మద్దతు తెలపడం జరిగింది. ఈ యొక్కబంద్ వలన పట్టణంలోని రోడ్లన్నీ నిర్మానుషంగా మారాయి. రామగిరి మండల బీజేపీ అధ్యక్షుడు కొండు లక్ష్మణ్, బిజెపి నాయకులు ఈయొక్క బంద్ కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా వీక్షిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ బందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సంపూర్ణ మద్దతు ఇచ్చిన ప్రతి ఒక్కరికి, వ్యాపార యజమానులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల హిందువుల్లో ఐక్యత భావం పెంపొందుతుందని ఇప్పటికైనా హిందువులంతా ఏకతాటిపై ఉండాలని అన్నారు. దేశంలోని హిందువుల పైన దాడి జరిగితే ప్రతి ఒక్క హిందువు ఖండించవలసిన అవసరం ఉందని పాకిస్తాన్ లాంటి దేశంలోని వివిధ మతాలకు చెందిన వారు హిందువులపై దాడి చేస్తే ప్రతి ఒక్క హిందువు స్పందించి వారిని తరిమి కొట్టాలని హిదువుకి హిందువే తోడుగా నిలవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ తొట్ల రాజు, బిజెపి నాయకులు కొత్త కమలాకర్, ఇరుగురాళ్ల సంపత్, సిరారపు వెంకటేష్, చిదురాల శివ, గసిరెడ్డి నాగరాజు, రేణిగుంట్ల విజయ్, నరేష్, మునుగోటి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగంపై జిల్లా పంచాయతీ అధికారి విచారణ



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/(అక్షరం న్యూస్) మే 02:**
రఘునాథపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంకు సంబంధించిన నిధుల దుర్వినియోగంపై జిల్లా పంచాయతీ అధికారి నాగపూరి స్వరూప రాణి శుక్రవారం విచారణ చేపట్టారు. గ్రామ పంచాయతీ నిధులు 2024-25 ఆర్థిక సంవత్సరంకు సంబంధించిన రూ. 9.20 లక్షలు ఎస్టీవో లో జమ చేయకుండ నేరుగా వినియోగించి అప్పటి పంచాయతీ కార్యదర్శి కవిత నిధుల దుర్వినియోగానికి పాల్పడినట్లు మండల పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు డిపీవోకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు విచారణ చేపట్టిన బీపీవో స్వరూప రాణి రూ. 9.20 లక్షలకు సంబంధించిన బిల్లులను సమర్పించాలని కవితను ఆదేశించారు. గ్రామ పంచాయతీ అత్యవసరాల నిమిత్తం ఎస్టీవోలో జమ చేయకుండ నిధులు వినియోగించానని పంచాయతీ కార్యదర్శి కవిత తెలిపారు. పంచాయతీరాజ్ చట్టం ప్రకారం గ్రామ సభ అమోదం తీసుకోకుండ ఎట్టి పరిస్థితుల్లో జీపీ నిధులను వినియోగించడం నేరమని డీపీవో తెలిపారు. గ్రామ పంచాయతీ రికార్డులను పరిశీలించిన డీపీవో వాటిని సీజ్ చేసి డిపీవో కార్యాలయానికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా డీపీవో స్వరూప రాణి మాట్లాడుతూ జీపీ నిధుల వినియోగంపై విచారణ నిర్వహించిన అనంతరం కలెక్టర్ కు నివేదికను అందజేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఎంపివో వెంకటేశ్వర్లు. పంచాయతీ కార్యదర్శి బాలకిషన్, సిబ్బంది హజ్మత్, దీప లు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు




**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**జంక్షన్ల వద్ద ప్రమాదాల నియంత్రణకు పకడ్బందీ కార్యాచరణ అమలు**

**రోడ్డు ప్రమాదాల నియంత్రణ పై నిర్వహించిన సమావేశం లో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి ప్రతినిధి మే 02 అక్షరం న్యూస్,**
జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సంబంధిత అధికారులతో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, డి.సి.పి కరుణాకర్లి తో కలిసి రోడ్డు ప్రమాదాల నియంత్రణ పై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పట్టిష్ట చర్యలు తీసుకోవాలని, రోడ్డు భద్రత ప్రమాణాల పై విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లాలో అధికంగా ట్రాఫిక్ ఉండే జంక్షన్ల వద్ద అవసరమైన జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు. ప్రతి పాఠశాల వద్ద స్కూల్ జోన్ బోర్డులు ఉండాలని అన్నారు. పెద్దపల్లిలోని కూనారం జంక్షన్, కమాన్ జంక్షన్, బస్ స్టాండ్ జంక్షన్, మంథని ఫ్లైఓవర్ వద్ద సాధ్యమైన మేర రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. జంక్షన్లో ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారు చేయాలని, అవసరమైన లైటింగ్ సౌకర్యం కల్పించాలని, జంక్షన్ల కంటే ముందు ఇరు వైపులా అవసరమైన బోర్డులను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలోని రహదారి పిచ్చి మొక్కల తొలగింపుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. లారీలు, ట్రాక్టర్ లు, భారీ వాహనాలు, కార్లకు ముందు వెనుక తప్పనిసరిగా రేడియం స్టిక్కర్లు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. రాజీవ్ రహదారి పై అవసరమైన చోట పోలీస్, ఆర్.టి.ఓ అధికారుల సమక్షంలో రంబల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.రహదారి పై అవసరమైన చోట హై మాస్ లైటింగ్ కోసం ప్రతిపాదనలు అందించాలని అన్నారు. రహదారి పై టర్నింగ్ దగ్గర వెంటనే రేడియం స్టిక్కర్లతో బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలో ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ వాడకం పై విస్తృత ప్రచారం కల్పించాలని, జిల్లాలోని బ్లాక్ స్పాట్స్ వద్ద స్పీడ్ లిమిట్ బోర్డులను, యాక్సిడెంట్ ఏరియా లో స్టిక్కర్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. హెల్మెట్ ధరించకపోవడం, ట్రిబుల్ రైడింగ్, మద్యం తాగి వాహనం నడపడం, సీట్ బెల్ట్ ధరించడం మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడపడం, అతివేగం వంటివి ప్రమాదకరమని, చట్ట ప్రకారం నేరమని ప్రజలకు తెలియజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల తుది జాబితా 2 రోజులలో తయారు చేయాలి



**:: జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష -పాలకుర్తి, అంతర్గాం మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల ధృవీకరణ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి ప్రతినిధి మే 02 అక్షరం న్యూస్**
ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల తుది జాబితా 2 రోజులలో తయారు చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సంబంధిత అధికారులను ఆదేశించారు.

శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పాలకుర్తి, అంతర్గాం మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల ధృవీకరణ పై సంబంధిత అధికారులతో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి మొదటి విడతల్లో పాలకుర్తి మండలానికి 594 , అంతర్గాం మండలానికి 512 ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం కేటాయించిందని, ఇందిరమ్మ కమిటీల నుంచి సేకరించిన ఇందిరమ్మ ఇండ్ల అర్హుల జాబితాను అధికారులు మరోసారి క్షేత్రస్థాయిలో పరిశీలించాలని అన్నారు. రాబోయే రెండు రోజులలో ఇందిరమ్మ కమిటీలు అందించిన జాబితాను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసి ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాలు ప్రకారం అర్హులో కాదో తేల్చాలని, అనర్హులు ఎవరైనా ఉంటే జాబితా నుంచి తప్పనిసరిగా తొలగించాలని, 2 రోజులలో తుది లబ్ధిదారుల జాబితా తయారు చేయాలని అన్నారు. మండలాల్లో తుది లబ్ధిదారుల జాబితా సిద్ధం చేస్తే జిల్లా ఇంచార్జి మంత్రి ఆమోదం తీసుకొని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని, వీటిని త్వరగా గ్రౌండ్ చేసుకుంటే వర్షాకాలం లోపు నిర్మాణ పనులు ప్రారంభించ వచ్చని అన్నారు.

ఈ సమావేశంలో ప్రాజెక్టు డైరెక్టర్ హౌసింగ్ రాజేశ్వర్, తాహాసిల్దార్ జ్యోతి, పంచాయతీ సెక్రటరీలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం మండలంలో ప్రారంభమైన వేసవి శిక్షణ శిబిరాలు





**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 2 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ఈనెల 1వ తేదీ నుంచి నుండి జూన్ 10 వరకు,1నుండి 7వ, తరగతి ప్రభుత్వ విద్యార్థులకు ప్రతీ పాఠశాలలో సమ్మర్ క్యాంపులు నిర్వహిస్తున్నామని రామగుండం మండల విద్యాధికారి గడ్డం చంద్రయ్య తెలిపారు. .విద్యార్థుల్లల్లో ఎడ్యుకేషన్ గ్యాప్ ఏర్పడకూడదని, కనీస సామర్థ్యం లు రాని విద్యార్థులకు వాటిని నేర్పుటకు 42 ప్రభుత్వ పాఠశాలల్లో ఈ క్యాంపులు ఏర్పాటు చేయడం జరిగినది మండల విద్యాధికారి గడ్డం చంద్రయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులకు ముఖ్యంగా తెలుగు, ఆంగ్లము, గణితము మరియు డ్రాయింగ్ మొదలగు అంశాలలో వాలంటీర్స్ తో భోదన చేయడం జరుగుతుంది.ఈ సమ్మర్ క్యాంప్స్ వల్ల విద్యార్థుల విద్యతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్రోల్మెంట్ పెరగడానికి అవకాశం కలదు.తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ బిడ్డల భవిష్యత్తుకు తోడ్పాడాలని ఈ సందర్భంగా కొరరు.ఈ క్యాంపులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షిస్తూ పాఠశాల స్థాయిలో ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా చూడాలని ఆదేశాలు ఇచ్చామని అన్నారు.

# మే 6న జాబ్ మేళా నిర్వహణ జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు



**పెద్దపల్లి ప్రతినిధి మే 2 అక్షరం న్యూస్**
జల్లాలోని నిరుద్యోగ యువకులకు కేఎల్ గ్రూప్ సర్వీసెస్ మేడ్చల్ లో ఉద్యోగాలు కల్పించుటకు మే 6న మంగళవారం రోజున రూమ్ నెంబర్ 225 నూతన కలెక్టర్ భవన సముదాయంలో గల జిల్లా ఉపాధి కార్యాలయం లో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతి రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.కేఎల్ గ్రూప్ సర్వీసెస్ మేడ్చల్ సంస్థలో 50 వేర్ హౌసింగ్ అసోసియేట్ పోస్టులు ఖాళీలు ఉన్నాయని, పోస్టులకు 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని, వీరి వయస్సు 18-35 లోపు, ఉండాలని తెలిపారు.ఆసక్తి ఉన్నవారు మే 6 న ఉదయం 11 గంటల సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో %=శీశీఎ చీశీ%. 225 నూతన కలెక్టర్ భవన సముదాయంలో, పెద్దకాల్వల పెద్దపల్లి మొదటి అంతస్థులో వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 6309518695, 7093172221, 7093172221, 709317222 8985336947,, నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు ఆ ప్రకటనలో తెలిపారు.

## మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసిన

# హెల్పింగ్ హాండ్స్ సేవా యూత్



**పెద్దపల్లి టౌన్ మే 02 అక్షరం న్యూస్**
ప్రజలకు ఏదో ఒక రకంగా సేవా చేయాలనే దృక్పథంతో నిత్యం కార్యక్రమాలు చేపడుతున్నారు పెద్దపల్లి పట్టణానికి చెందిన హెల్పింగ్ హాండ్స్ సేవా యూత్ సభ్యులు శుక్రవారం రోజున మండే ఎండల్లో మజ్జిగ ప్యాకెట్లు ప్రజలకు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు హెల్పింగ్ హాండ్స్ సేవా యూత్ ప్రెసిడెంట్ కుక్క శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో అర్మినా స్వచ్ఛమైన బెల్లం చాయ్ సహకారంతో కునారం రోడ్డులో గల హెల్పింగ్ హాండ్స్ సేవ యూత్ చలివేంద్రం వద్ద చుట్టుపక్కల గ్రామాలకు వెళ్లే ప్రజలకు 200 మజ్జిగ ప్యాకెట్లు హెల్పింగ్ హాండ్స్ సేవ యూత్ సభ్యులు పంచడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆర్మీనా బెల్లం చాయ్ ప్రోపరేటర్ శేఖర్ తిరుపతి అభినవ్ శ్రీనాథ్ విజయ్ శ్రావణ్ సుమన్ తదితరులు పాల్గొన్నారు

# నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బిజెపి నేతలు

### కులగణనతో దేశంలో సామాజిక ఐక్యత బలపడుతుంది
### కులగణనకు కాంగ్రెస్,వామపక్షాలు తొలి నుంచీ వ్యతిరేకం
### = బిజేపి రామగుండం ఇంచార్జీ కందుల సంధ్యారాణి





**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే2 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

భారతదేశ వ్యాప్తంగా జనగణన తో పాటే కుల గణనను చేయడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ, బీజేపీ ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు అందమల్ల ఆనంద్ గౌడ్ సూచనల మేరకు బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పిడుగు కృష్ణ ముదిరాజ్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.

గోదావరిఖని మెయిన్ చౌరస్తాలో శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో రామగుండం నియోజకవర్గ బిజేపి ఇంచార్జి కందుల సంధ్యారాణి , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెరుగు హనుమంతు గౌడ్ మరియు ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పిడుగు కృష్ణ ముదిరాజ్ పాల్గొన్నారు... బిజెపి నాయకులు మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించి అనంతరం రామగుండం నియోజకవర్గ బిజేపి ఇన్చార్జి కందుల సంధ్యారాణి,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ...దేశవ్యాప్తంగా జనాభా లెక్కలతోపాటు కులగణనను చేపట్టాలని మోదీ సర్కారు కీలక నిర్ణయం తీసుకుంది అన్నారు. పారదర్శకతతో దేశవ్యాప్తంగా కులగణన చేయడం ద్వారా రాజకీయ ప్రయోజనాలకంటే సామాజిక అభివృద్ధికే పెద్దపీట వేయడం జరిగిందన్నారు..

కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు వారి స్వార్థ రాజకీయ కారణాలతో కులాల లెక్కలు తీశాయని,ఇలాంటి వాటితో సమాజంలో చాలా సందేహాలు ఉంటాయి అన్నారు.కానీ మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వందేశంలో సామాజిక ఐక్యత దెబ్బతినకుండా ఉండాలన్న లక్ష్యమే ధ్యేయంగా కులగణను చేపట్టడం జరుగుతుందన్నారు.కులగణనకు కాంగ్రెస్ తొలినుంచీ వ్యతిరేకం అని,బిజెపి ప్రభుత్వం జరిపే జన, కులగణనతో దేశం పటిష్ఠంగా మారుతుంది అన్నారు.. ఏ వర్గాన్నీ నొప్పించకుండా 10 శాతం ఈడబ్ల్యూఎస్ కోటాను మేం తీసుకొచ్చామని, అదేవిధంగా అందరికీ న్యాయం జరిగేలా కుల గణన ఉంటుంది అన్నారు ...కేంద్ర ప్రభుత్వం జనాభా లెక్కలతోపాటే కులగణనను నిర్వహించాలని తీర్మానించడం జరిగిందని తెలిపారు.తెలంగాణ, కర్ణాటకల్లో కులగణన కాంగ్రెస్ జరిపిన కుల అస్తవ్యస్తంగా ఉందనీ,అది కేవలం వారి రాజకీయంగా స్వార్థం కోసం చేశారు అన్నారు.స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి చేపట్టిన జనాభా లెక్కల్లో కులగణనను చేర్చలేదని,2010లో అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్ నేతృత్వంలో జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో కుల గణనపై నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఆమేరకు లోక్‌సభకు హామీ ఇచ్చారు కానీ, మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసి.. కులగణనకు బదులు సామాజిక ఆర్థిక సర్వే(ఎసఈసీసీ)-2011ను నిర్వహించారన్నారు.

కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే కాంగ్రెస్ నేతృత్వంలోని కూటమి కులగణనను వాడుకుంటున్నాయి అని వారు ఆరోపించారు.జనగణన కేంద్ర ప్రభుత్వ బాధ్యత అన్నారు. జనగణన రాజ్యాంగం బద్దంగా చేస్తోంది అన్నారు. రాజకీయాల వల్ల మన సామాజిక ఐక్యత దెబ్బతినకుండా ఉండేందుకు కులగణనను జనాభా లెక్కల్లో భాగంగా పారదర్శకంగా నిర్వహించాలని కేంద్ర క్యాబినెట్ నిర్ణయించింది" అన్నారు. ఉత్తుత్తి సర్వేలు జరపడం తమ లక్ష్యం కాదని తెలిపారు. తాము జరిపే జనగణన, కులగణనతో దేశ సామాజిక, ఆర్థిక నిర్మాణం పటిష్ఠం అవుతుందని, దేశం అభివృద్ధి పథంలోకి పయనిస్తుం దన్నారు. దేశ, సమాజ ప్రయోజనాలకు, విలువలకు మోదీ ప్రభుత్వం ఎంత కట్టుబడి ఉందో ఈ నిర్ణయంతో స్పష్టమవుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు కోమల మహేష్, జక్కుల నరహరి, మచ్చ విశ్వాస్, బిజెపి మండల అధ్యక్షులు కోడూరు రమేష్, గుండు బోయిన భూమయ్య, మిట్టపల్లి సతీష్ కుమార్, బోడకుంట సుభాష్ నాయకులు తోట కుమార స్వామి, పల్లికొండ నర్సింగ్,తడగొండ నరసయ్య,అందె రాజకుమార్ చారి,బుంగ మహేష్, శివరామకృష్ణ,ఇరుగురాల శివకుమార్, కాదాసి శంకర్, మామిడి వీరేశం,దండు పవన్, ప్రవీణ్, పద్మ, అపర్ణ, సుద్దాల సాయి చరణ్, మబ్బు శివ, అయితే పవన్, శివకుమార్,తోకల రాజు,కన్నూరి రజినీకర్,జాతర్ల చంద్రయ్య, గద్దల దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# వాణి పాఠశాల విద్యార్థినులను అభినందించిన జిఎం

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మే 02 అక్షరం న్యూస్ ::**

పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో మండల స్థాయి ర్యాంకులు సాధించిన రామగిరి మండలం లోని వాణి సెకండరీ పాఠశాల విద్యార్థులు ఓ సాహితీ (584), చిప్ప సాత్విక్ (581), పి మాన్విత (578)లను శుక్రవారం ఆర్-3 జిఎం కార్యాలయంలో ఆర్జీ 3 జిఎం నరేంద్ర సుధాకర్ రావు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఇదే పట్టుదలతో భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు జరగాలని జిఎం ఆకర్షించారు. అదేవిధంగా మండల స్థాయిలో అత్యధికం ర్యాంకులు సాధించిన వాణి స్కూల్ యజమాన్యాన్ని సిబ్బందిని ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పి ఈ టి ఒద్దుల తిరుపతి పాల్గొన్నారు..



# ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ కలిసిన రామగుండం ఎమ్మెల్యే

**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 2 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

డా. బి. ఆర్. అంబేద్కర్ తెలంగాణ సెక్రటేరియట్ లో, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నూతన చీఫ్ సెక్రటరీగా బాధ్యతలు స్వీకరించిన సీనియర్ ఐఏఎస్ అధికారి రామకృష్ణ రావు కి రామగుండం శాసనసభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, "తెలంగాణ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించే స్థాయిలో సీఎస్ పదవి ఉంటుంది. అటువంటి పదవిలో రామకృష్ణ రావు నియమితులవ్వడం ఆనందకరం. ఆయన్ను చీఫ్ సెక్రటరీగా నియమించిన ప్రభుత్వం నిర్ణయం అభినందనీయం," అని పేర్కొన్నారు.అలాగే, ఆయన అనుభవం, పరిపాలనా నైపుణ్యం ద్వారా రాష్ట్ర అభివృద్ధిలో మరింత పురోగతి సాధిస్తారని శాసనసభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు.



# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### చేసిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి
### సత్తుపల్లి నియోజకవర్గంలో ముమ్మర పర్యటన..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 2 (అక్షరంన్యూస్)**



సత్తుపల్లి నియోజకవర్గంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి శుక్రవారం పర్యటించారు. తొలుత పెనుబల్లి మండలం ముత్తగూడెం గ్రామంలో రూ. 9లక్షల ఎంపీ ల్యాడ్స్ నిధులతో చేపట్టే సీసీ రోడ్డు నిర్మాణ పనులకు సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయితో కలిసి శంకుస్థాపన చేశారు. పనులను నాణ్యతగా సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఆ తర్వాత సత్తుపల్లి లోని జేవీఆర్ డిగ్రీ కళాశాలను సందర్శించారు. అక్కడ రూ. 37 లక్షలతో నిర్మించనున్న మరుగుదొడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.రూ. 95 లక్షల రూసా ఫండ్ పత్రం అందజేత.. సత్తుపల్లి లోని జేవీఆర్ కళాశాల అభివృద్ధి కోసం మంజూరైన రూసా ఫండ్ నిధులు రూ. 95 లక్షల మంజూరు పత్రాన్ని ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, ఎమ్మెల్యే మట్టా రాగమయి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. గోపి, అధ్యాపక బృందానికి అందజేశారు. ఒక ప్రణాళిక ప్రకారం ఈ నిధులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆ తర్వాత ఎన్ సీసీ విద్యార్థులతో ఎంపీ మాట్లాడి అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మట్టా దయానంద్, మండలాల బాధ్యులు, జిల్లా నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మే 5 నుంచి 20 వరకు జిల్లాకు ఒక మండలంలో రెవెన్యూ సదస్సులు నిర్వహణ

### రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి
### మే నెల చివరి వరకు ప్రతి దరఖాస్తు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలి
### భూ సేకరణ జరిగిన భూముల వివరాలు అప్ డేట్ చేయాలి
### నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణకు పటిష్ట కార్యాచరణ అమలు
### అర్హుల కు ఇందిరమ్మ ఇండ్ల పథకం కేటాయించాలి
### భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సుల పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి వర్యులు పొంగులేటి



**పెద్దపల్లి ప్రతినిధి, మే 2 అక్షరం న్యూస్:**

భూ భారతి చట్టం రూల్స్ ప్రకారం ప్రజల నుండి వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ లతో కలిసి భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులు, నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్ల పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. లిసమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణుతోలి కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.లిమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ,మే 5 నుంచి మే 20 వరకు పైలట్ ప్రాజెక్టు జిల్లాలు మినహాయించి మిగిలిన జిల్లా లలో ఒక మండలాన్ని పైలట్ గా తీసుకొని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యల పై ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని మంత్రి సూచించారు. జూన్ 2 వరకు పైలట్ ప్రాజెక్ట్ క్రింద వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి కృషి చేయాలని మంత్రి తెలిపారు.

పైలట్ ప్రాజెక్టు కింద చేపట్టిన 4 మండలాల్లో రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పై ప్రజల నుంచి 12 వేల 759 దరఖాస్తులు వచ్చాయని అన్నారు. భవిష్యత్తులో జరిగే రాష్ట్రవ్యాప్త రెవెన్యూ సదస్సులు సుమారు 15 లక్షల దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని మంత్రి పేర్కొన్నారు.గ్రామాల్లో ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు పరిష్కరిస్తే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని అన్నారు. భూ భారతి చట్టంలో దరఖాస్తు చేసుకునే సమయంలో సరిగ్గా దరఖాస్తు నమోదు అయ్యేలా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రభుత్వ భూములలో పొజిషన్ ఉన్న రైతుల దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించాలని, భూమి లేని నిరుపేదలు పోజిషన్ లో ఉంటే వారికి పట్టాలు ఇచ్చేందుకు ముఖ్యమంత్రితో చర్చించి సానుకూలంగా నిర్ణయం తీసుకుంటామని మంత్రి తెలిపారు.పట్టాలు ఉండి పొజిషన్ లో లేని దరఖాస్తులను కూడా పరిశీలించాలని అన్నారు. హై కోర్టు నుంచి అనుమతి రాగానే సాధా బైనామా దరఖాస్తులు పరిష్కారం చేయాలని, దీనికి అవసరమైన కార్యాచరణ పూర్తి చేయాలని మంత్రి సూచించారు. భూ సర్వే కు సంబంధించిన సమస్యలు, ఆర్.ఎస్.ఆర్ ఎక్సస్ సమస్యలు పరిష్కరించాలని, భూ సేకరణ కింద ప్రభుత్వం సేకరించిన భూముల రికార్డులు అప్ డేట్ చేయాలని మంత్రి కలెక్టర్ లను ఆదేశించారు. మే నెల చివరి వరకు రెవెన్యూ సదస్సులు వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి తప్పులు లేకుండా పరిష్కారం చూపాలని మంత్రి పేర్కొన్నారు.గతంలో పంపిణీ చేసిన అసైన్డ్ భూముల పట్టాలు ఎవరైనా విక్రయిస్తే ముందు ఆ పట్టాలు రద్దు చేస్తున్నట్లు తెలిపారు. కొనుగోలు చేసిన వారు భూమి లేని నిరుపేద లైతే ప్రభుత్వం చర్చించి ఎంత భూమి క్రమబద్ధీకరించాలి అనే అంశంపై నిర్ణయం తీసుకుంటామని అన్నారు. అటవీ భూముల వివాదాల పరిష్కారానికి కూడా కృషి చేయాలని అన్నారు.నీట్ పరీక్ష కేంద్రాలను ముందుగా జిల్లా కలెక్టర్, పోలీస్ ఉన్నతాధికారులు స్వయంగా పరిశీలించి ఏర్పాట్లు పర్యవేక్షించాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు త్రాగు నీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, ఓఆర్ఎస్ ప్యాకేట్లతో చిన్న మెడికల్ క్యాంపు, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూసుకోవాలని అన్నారు. సీసీ కెమెరాలు, అవసరమైన మేర పోలీస్ భద్రత కల్పించాలని అన్నారు.

ప్రశ్న పత్రాలు స్టోర్ చేసే స్ట్రాంగ్ రూం వద్ద సిసిటివి ఉండాలని, పోలీస్ బందోబస్తుతో పరీక్ష కేంద్రాలకు ప్రశ్నా పత్రాలను తరలించాలని అన్నారు. పరీక్ష కేంద్రాల గేటు మధ్యాహ్నం 1.30 గంటలకు మూసి వేయాలని, ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా చెక్ చేసిన తర్వాత మాత్రమే పరీక్ష కేంద్రం లోపలికి అనుమతించాలని, బయో మెట్రిక్ అటెండెన్స్ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.కేంద్ర ప్రభుత్వం నుంచి అర్బన్ పీఎం ఆవాస్ యోజన కింద లక్షా 13 వేల ఇండ్లు మంజూరయ్యాయని, ప్రతి నియోజకవర్గ పరిధిలోని పట్టణ ప్రాంతాలలో కనీసం 500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యేలా చూడాలని మంత్రి అన్నారు. పి.ఎం.ఎల్.ఏ పోర్టల్ లో లబ్ధిదారుల ధ్రువీకరణ ఆధార్ నెంబర్ లతో పూర్తి చేయాలని, దీని ద్వారా కేంద్ర ప్రభుత్వం నుంచి మనకు మొదటి విడత కింద 700 కోట్ల పైగా నిధులు వస్తాయని అన్నారు. 600 చదరపు ఫీట్లు కంటే ఎక్కువ విస్తీర్ణంలో నిర్మిస్తే మనకు ప్రభుత్వం నిధులు రావని, లబ్ధిదారులకు వివరించి 600 ఫీట్ల లోపు కట్టేలా చూడాలని అన్నారు. పైలెట్ గ్రామాలలో మనం మంజూరు చేసిన 51 వేల ఇందిరమ్మ ఇండ్లలో ఇప్పటివరకు 10 వేల ఇంటి నిర్మాణాలు మాత్రమే ప్రారంభమయ్యాయని, 2019 ఇండ్లు బేస్మెంట్ పూర్తి చేసుకుంటే ఇటీవలే లక్ష రూపాయలు విడుదల చేశామని, ఇంటి నిర్మాణాలలో పురోగతి రావాల్సిందేనని, కలెక్టర్లు హౌసింగ్ శాఖపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. హౌసింగ్ కోసం ప్రత్యేకంగా ప్రతి మండలానికి అసిస్టెంట్ ఇంజనీర్లను ప్రభుత్వం కేటాయిస్తుందని అన్నారు. ప్రతిరోజు ఇంచార్జి మంత్రులతో సమన్వయం చేస్తూ అర్హుల జాబితా ప్రకటించి ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించాలని, మే 10వ తారీఖు లోపు పూర్తి స్థాయిలో ఇండ్లు గ్రౌండ్ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద వార్త పత్రికల్లో వచ్చే వ్యతిరేక వార్తలకు ఎప్పటికప్పుడు రిజెండర్ జారీ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని, ప్రజలకు చెల్లింపులు సకాలంలో అందుతుందని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న లిప్రధాన కార్యదర్శి కే రామ కృష్ణారావు మాట్లాడుతూ,లి భూ భారతి చట్టం పైలెట్ ప్రాజెక్టు కింద వచ్చిన దరఖాస్తులను చట్టం ప్రకారం పరిష్కరించాలని సూచించారు. అధికారులు అందుబాటులో ఉన్న సమయాన్ని దృష్టిలో ఉంచుకొని దరఖాస్తుల స్క్రూటిని మార్గం సుగమం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి భూ భారతి సమస్యల పరిష్కారం చేపట్టాలని అన్నారు. మే 4న జరిగే నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణ పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అన్నారు. రాష్ట్రంలోనే 24 జిల్లాల పరిధిలో 190 పరీక్షా కేంద్రాలలో నీట్ ప్రవేశ పరీక్ష జరుగుతుందని , 72 వేల 507 అభ్యర్థులు పరీక్షలు హాజరయ్యే అవకాశం ఉందని అన్నారు. గతంలో జరిగిన ఎటువంటి పొరపాట్లు మరో సారి పున:రావృతం కాకుండా జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలని సిఎస్ కలెక్టర్లకు సూచించారు. నీట్ ప్రవేశ పరీక్షకు జిల్లా స్థాయిలో చేస్తున్న ఏర్పాట్ల గురించి అభ్యర్థులకు తెలిసే విధంగా పత్రికల, మీడియా ద్వారా ప్రచారం కల్పించాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు ముందుగానే చేరుకునేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు.పేదలకు ప్రభుత్వం అందించే శాశ్వత ఆస్తి ఇందిరమ్మ ఇండ్లని, ఇది ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మమైన కార్యక్రమం అని, అర్హుల జాబితా ఎంపిక చేయడం చాలా కీలకం అవుతుందని, అనర్హులకు పథకం అందితే ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని అధికారులు పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని సి.ఎస్ పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాలు, పట్టణ ప్రాంతాల్లో నిర్మించే ఇందిరమ్మ ఇండ్లకు కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా మనకు సహాయం అందే విధంగా మార్గదర్శకాలను పాటించాలని సిఎస్ అధికారులకు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి పెద్దపెల్లి జిల్లాలో ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ సంబంధించి ధర్మారం మండలంలో 650 ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ఎంపిక ఎంపిక చేసి ఇంచార్జ్ మంత్రి కి ప్రతిపాదనలు పంపుతామని అన్నారు. పెద్దపల్లి ,రామగుండం ,మంథని అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో స్థానిక ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకుంటూ 2,3 రోజులలో లబ్దిదారుల తుది ధృవీకరణ పూర్తి చేస్తామని అన్నారు. అర్హుల జాబితాను ఇంచార్జి మంత్రి ద్వారా ఆమోదింప జేసుకొని లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ చర్యలు చేపడతామని అన్నారు. ఈ వీడియో సమావేశంలో ఆర్డీఓలు బి.గంగయ్య, ప్రాజెక్టు డైరెక్టర్ హౌసింగ్ రాజేశ్వర్, తహసిల్దార్, కలెక్టరేట్ పర్యవేక్షకులు, రెవెన్యూ సిబ్బంది, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టిపిసి టౌన్ షిప్ లో చెట్టు పైనుంచి పడి మేస్త్రీ మృతి

**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 2 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



ఎన్ టి పి సి టౌన్షిప్లో శుక్రవారం ప్రమాద వర్షాలతో చెట్టుపై నుంచి పడి మేస్త్రి మృతి చెందాడని ఎస్ఐ మానసిక తెలిపారు. ఆమె చెప్పిన వివరాల ప్రకారం ఎన్టిపిసి పీకే రామయ్య కాలనీకి చెందిన కోగిసిర్ సునని తండ్రి పేరు నార్ని సునానీ, 42 సంవత్సరాలు అనే వ్యక్తి తన భార్య ఏర్పులా సునాని తో కలిసి పిటిఎస్ ఎన్టిపిసి లోని శ్రీ చైతన్య స్కూల్ వద్ద కాంపౌండ్ వాల్ వద్ద మేస్త్రి పని చేస్తూ భోజన విరామ సమయంలో క్వార్టర్స్ దగ్గరలో ఉన్న మామిడి చెట్టు ఎక్కి మామిడికాయలు తెంపుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడిపోయాడు. తలకి ఎడమ చెవికి తీవ్ర గాయాలు కావడంతో అతడిని పిటిఎస్ లోని ధన్వంతరి హాస్పిటల్ కి తీసుకువెళ్లగా అక్కడ డాక్టర్లు పరిశీలించి చనిపోయినాడు అని చెప్పినారు. మృతుడికి భార్య ఒక కొడుకు ఒక కూతురు ఉన్నారు.మృతుడి కొడుకు రాహుల్ సునానికి ఫిర్యాదు మేరకు ఎన్టీపీసీ ఎస్సై ఎం. మానస కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సీసీ డ్రైన్ పనులను ప్రారంభించిన ..

# టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు.

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 2/ వైరా (అక్షరంన్యూస్)**





వైరా మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు నందు వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ ఫండ్స్ నుండి మంజూరైన సీసీ డ్రిన్ పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. రానున్న కాలంలో 13వ వార్డుకు పెద్ద ఎత్తున స్థానిక శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ సహకారంతో నిధులను మంజూరు చేయిస్తామని స్థానిక మహిళలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ల నాగరాజు, మైనార్టీ నాయకులు సయ్యద్ అన్వర్, బండ్ల కృష్ణ, 13వ వార్డు స్థానికులు పాల్గొన్నారు.

# మదీనా టీ స్టాల్ వారి ఆధ్వర్యంలో మజ్జిగ నిమ్మరసం పంపిణీ..




**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 2 (అక్షరంన్యూస్)**

ఖమ్మం రైల్వే స్టేషన్ దగ్గర మదీనా టీ స్టాల్ లో ఆధ్వర్యంలో మజ్జిగ నిమ్మరసం పంపిణీ ఇస్తున్నారు. గత నెల రోజు నుంచి కంటిన్యూగా దూర ప్రాంతం నుంచి ఎక్కువగా రాకపోగా ఉండటం అది గమనించి ఎండ ఎక్కువగా ఉండడం అది గమనించి ప్రజలకి సేవా కార్యక్రమంచేస్తున్నారు. మదిన టీ స్టాల్ యజమాని షేక్ సలీం భాయ్, షేక్ మహబూబ్ ముజాహిద్. రెడ్డి, చిరంజీవి, ఎస్కే అబ్బాస్ బేగ్ ఖమ్మం సిటీకాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.

# అసాధ్యాలను సుసాధ్యం చేయడం మోడీకే సాధ్యం..

### కుల గణన ఒక బృహత్తర కార్యక్రమం - ఓబీసీలకు మేలు చేసేందుకే ఈ ప్రక్రియ..

### బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు - కులగణను హర్షిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో బైక్ర్యాలీ..

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 5 (అక్షరంన్యూస్)**



అసాధ్యాలను సుసాధ్యం చేయడం కేవలం ప్రధాని నరేంద్ర మోడీకే సాధ్యమని, ఇప్పటికే అయోధ్య, కాశ్మీర్, మహిళా బిల్లు, 370 యాక్ట్ తదితర విషయాల్లో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్న మోడీ ఇప్పుడు కుల గణనకు శ్రీకారం చుట్టబోతున్నారని భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు పేర్కొన్నారు. జనగణనలో భాగంగా కుల గణనను కూడా నిర్వహించాలని కేంద్ర కేబినేట్ నిర్ణయించిన సందర్భంగా కేంద్రానికి ధన్యవాదాలు తెలుపుతూ ఖమ్మం నగరంలో భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు నేతృత్వంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. తొలుత గాంధీచౌక్లోని ఆంజనేయస్వామి విగ్రహం వద్ద నుండి ప్రారంభమైన బైక్ర్యాలీ గాంధీచౌక్, వెంకటగిరి బ్రిడ్జి, చర్చికాంపౌండ్, బోనకల్ క్రాస్రోడ్డు, జమ్మిబండ, జడ్పీసెంటర్, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి, కృషి భవన్ చౌరస్తా, గట్టయ్య సెంటర్ మీదుగా బిజెపి జిల్లా కార్యాలయం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా గట్టయ్య సెంటర్లో బిజెపి ఖమ్మం టూటౌన్ మండల అధ్యక్షులు దనియాకుల వెంకట నారాయణ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని జిల్లా అధ్యక్షులు కోటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా గాంధీచౌక్లో కోటేశ్వరరా వు మాట్లాడుతూ ఓబీసీలకు సామాజిక న్యాయం కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం కుల గణనకు శ్రీకారం చుడుతుంటే రాహుల్ గాంధీ ఏదో ఉద్ధరించినట్లు కాంగ్రెస్ నేతలు సంబురాలు చేసుకోవడం సిగ్గుచేటని అన్నారు. త్వరలో జరగబోయే బీహార్ ఎన్నికల కోసం బీజేపీ కులగణన చేపడుతుందని మాట్లాడుతున్న కాంగ్రెస్ నేతలు బీహార్లో ఎప్పుడో కులగణన జరిగిన విషయాన్ని గ్రహించాలని చురకలంటించారు. 1934లో బ్రిటిష్ పాలనలో కుల గణన జరిగిందే తప్ప ఇప్పటి వరకూ పలుమార్లు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ మాత్రం ఏనాడూ ఆవర్గానికి సామాజిక న్యాయం ఊసే ఎత్తలేదని, ఇప్పుడు మాత్రం తామే ఉద్ధరిస్తున్నామంటూ ప్రగల్భాలు పలుకుతున్నారని ఎద్దేవా చేశారు. కేవలం ముస్లిం ఓట్లను దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ ఇంతకాలం కులగణన ఊసు ఎత్తలేదని విమర్శించారు. అనంతరం ద్విచక్ర వాహనాలపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మోడీ నాయకత్వం వర్ధిల్లాలి.. కులగణనకు శ్రీకారం చుట్టిన మోడీకి ధన్యవాదాలు అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ కొనసాగింది. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటీవ్ సభ్యులు సన్నె ఉదయ్ ప్రతాప్, ఇవి.రమేష్, ఖమ్మం అసెంబ్లీ ఇన్చార్జ్ అల్లిక అంజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవి కుమార్, రాష్ట్ర ఓబీసీ మోర్చా ఎగ్జిక్యూటీవ్ సభ్యులు జ్వాలా నర్సింహారావు, జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల సుధాకర్, అధికార ప్రతినిధి వీరవెల్లి రాజేష్, పమ్మి అనిత, టేకుమల్ల వీరూగౌడ్, రవిరాథోడ్, ఆర్విఎస్.యాదవ్, రుద్రగాని మాదవ్ వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు, ముఖ్యనేతలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమమే బీజేపీ ధ్యేయం..

### అన్ని వర్గాలకూ సామాజిక న్యాయమే లక్ష్యం.. బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు

**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మే 5 (అక్షరంన్యూస్)**



ప్రజా సంక్షేమమే భారతీయ జనతా పార్టీ ధ్యేయమని, అన్ని వర్గాల ప్రజలకు సామాజిక న్యాయం కల్పించే దిశగా కేంద్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఆ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ఉద్ఘాటించారు. జనగణనలో భాగంగా కులగణన కూడా నిర్వహించాలని బీజేపీ ప్రభుత్వం నిర్ణయించిన సందర్భంగా మోడీ ప్రభుత్వానికి దన్యవాదాలు తెలుపుతూ ఆపార్టీ ఖమ్మం జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు రాష్ట్ర కార్యవర్గంతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా మద్ధతుతో, వారి ఆమోదంతో బిజెపి ప్రభుత్వం అనేక చారిత్రాత్మక బిల్లులను ప్రవేశపెట్టి ఆమోదించిందన్నారు. గతంలో కాంగ్రెస్ పాలకులు యూపీఏ ప్రభుత్వంలో వారి స్వలాభం కోసమే బిల్లులను ప్రవేశపెట్టి బలవంతంగా ప్రజలపై రుద్దేవారని విమర్శించారు. ప్రజలకు లబ్ధి చేకూరేలా, సామాజిక న్యాయం కల్పించేలా పాలిస్తున్నది ఒక్క బిజెపి ప్రభుత్వం మాత్రమేనని, కుల మతాలకతీతంగా దేశ ప్రజలంతా బిజెపి బిల్లులను స్వాగతిస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. దశాబ్ధాల కాలం క్రితం జరిగిన జనగణన తప్ప ఇప్పటి వరకూ దాన్ని పునరుద్ధించిన దాఖలాలు కాంగ్రెస్ ప్రభుత్వం చేయలేకపోయిందన్నారు. అప్పటి జనాభా ప్రాతిపదికన ఆలోచిస్తే 50శాతం మేర జనాభా పెరిగిందని, దానికనుగుణంగా కులగణన నిష్పత్తి ప్రకారం సామాజిక న్యాయం చేయడమే బీజేపి లక్ష్యమని పేర్కొన్నారు. అందులో భాగంగానే జనగణనలో కులగణనను క్రోడీకరించిందని స్పష్టం చేశారు. కుల గణన వలన ఓబీసీలతో పాటు పేద మైనార్టీ వర్గాలకు కూడా రాజకీయపరంగా, ప్రభుత్వ సంస్థల్లో ఉద్యోగాల పరంగా, రిజర్వేషన్ల పరంగా న్యాయం చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్ర తీసుకున్న కులగణన నిర్ణయాన్ని ప్రజలు స్వాగతిస్తున్నారని, ప్రజలకు మేలు చేకూర్చేలా బిల్లులను ప్రవేశపెడుతూ వారి గుండెల్లో గూడు కట్టుకుంటున్న ప్రధాని నరేంద్రమోడీకి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటీవ్ సభ్యులు సన్నె ఉదయ్ ప్రతాప్, ఇవి.రమేష్లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కులగణను తీసుకురావడంలో ఏదో ఘనత సాధించినట్లు ప్రగల్భాలు పలుకుతుందని, ఆది నుండి కులగణను వ్యతిరేకించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఖమ్మం అసెంబ్లీ ఇన్చార్జ్ అల్లిక అంజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవి కుమార్, రాష్ట్ర ఓబీసీ మోర్చా ఎగ్జిక్యూటీవ్ సభ్యులు జ్వాలా నర్సింహారావు, జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల సుధాకర్, అధికార ప్రతినిధి వీరవెల్లి రాజేష్, పమ్మి అనిత, టేకుమల్ల వీరూగౌడ్, రవిరాథోడ్, ఆర్విఎస్.యాదవ్, రుద్రగాని మాదవ్ వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు, ముఖ్యనేతలు తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదాన్ని అరికట్టు దేశాన్ని సురక్షితంగా రక్షించుకుందాం



**మద్నూర్ /మే 02( అక్షరం న్యూస్ -కామారెడ్డి )**

జమ్మూ కాశ్మీర్ లో జరిగినటువంటి ఉగ్రవాద దాడిని ఖండిస్తూ మద్నూర్ మండల కేంద్రంలో ముస్లిం లు భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. శుక్రవారం రోజున జుమ్మా నమాజు చేసి ముస్లిం సోదరులు పహాల్గం సంఘటనకు నిరసనగా పెద్దలు, చిన్నలు చేతులకు నల్ల బ్యాడ్జిలు కట్టుకొని చేతులో భారత దేశం జాతీయ జెండా పట్టుకొని ఉగ్రవాదాలకు నిరసనగా మస్జీద్ నుండి గాంధీ చౌక్ వరకు ఉగ్రవాదాన్ని అరికట్టి భారత దేశాన్ని సురక్షితంగా ఉంచుకుందాం, భారత దేశం జిందాబాద్, ఉగ్రవాదులు నశించాలి వారికి తగిన బుద్ధి కల్పించాలని నిరసన ర్యాలీ నిర్వహించారు. గాంధీ చౌక్ వద్ద పహాల్గం సంఘటనలో అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయిన సందర్భంగా వారి ఆత్మకు అల్లహ శాంతి కల్పించాలని వారి కుటుంబ సభ్యులకు భగవంతుడిని యొక్క ఆశీర్వాదలు ఎల్లవేళ ఉండాలని 2 నిమిషాల పాటు మౌనం పాటించడం జరిగింది. నిరసన కార్యక్రమం లో అన్ని పార్టీల వారు పాల్గొనడం జరిగింది. ముస్లిం సోదరులు మాట్లాడుతూ ప్రతి ముస్లిం బిడ్డ భారత దేశంలో పుట్టడం జరిగింది. భారత దేశంలో తింటున్నాం భారత దేశం కొరకు మా ప్రాణాలు అర్పించి దేశ గౌరవాన్ని ప్రతి ముస్లిం కాపాడటం జరుగుతుందని తెలిపారు. జమ్మూ కాశ్మీర్ లో పహాల్గం లో దుష్ట శక్తుల యొక్క చేతులలో అమాయక ప్రజలు తమ ప్రాణాలు కోల్పోవడం బాధాకర విషయం అనీ తెలిపారు. ఇలాంటి సంఘటనలు మరోసారి పునవృతం కాకుండా విభేదాలు లేకుండా అందరం కలిసి కట్టి దేశ గౌరవాన్ని కాపాడుకుందాం అనీ తెలిపారు. ఉగ్రవాదం పై కేంద్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయాన్ని ప్రతి ఒక్కరి మద్దతు తో పాటు మా యొక్క అన్ని రకాల సహకారం ఉంటదాని తెలిపారు. ఉగ్రవాదాన్ని పూర్తి స్థాయిగా నిర్మూలించి దేశ రక్షణ కొరకు మా పూర్తి మద్దతు ఉంటదాని తెలిపారు. ఈ కార్యక్రమం లో జామ మస్జీద్ సదార్ ఏజాజ్ ఖాన్, ముఫ్తి సహాబ్, షేక్ అహ్మద్, జావీద్ పటేల్, దారస్వార్ సాయిలు, విజయ్ పాకల్ వార్, కృష్ణ పటేల్ రౌత్వార్, తుకారం తెప్పవార్, గడ్డం లక్ష్మణ్, అయూబ్ భాయ్, రైస్ ఖాన్, బషీర్, షకీల్, మద్నూర్ కేంద్ర ముస్లిం మత పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాల దొంగల ముఠా అరెస్ట్

### ... జల్సాలకు అలవాటు పడి దొంగతనం

### .... ఐదు లక్షల విలువ గల ఆరు ద్విచక్ర వాహనాలు స్వాధీనం

### ... వివరాలు వెల్లడించిన పెద్దపల్లి డిసిపి కరుణాకర్

**పెద్దపల్లి ప్రతినిధి మే 2 అక్షరం న్యూస్**




జల్సా లకు అలవాటు పడి ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడ్డ దొంగల ముఠా సభ్యులను అరెస్ట్ చేశారు బసంత్ నగర్ ఎస్సై రాందేని స్వామి ఆధ్వర్యంలో పోలీసులు శుక్రవారం చాకచక్యంగా పట్టుకున్నారు.వారి వద్ద 5 లక్షల విలువగల 6 ద్విచక్ర వాహనాలు స్వాధీన పరుచుకొని, ఇద్దరిని అరెస్ట్ పోలీసులు అరెస్ట్ చేశారు.బసంత్ నగర్ పోలీస్ స్టేషన్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పెద్దపల్లి డిసిపి కరుణాకర్ పూర్తి వివరాలు వెల్లడించారు.ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.బసంత నగర్, అంతర్గం, పెద్దపల్లి ఏరియాలలో తిరుగుతూ జల్సాలకు అలవాటు పడి వాహనాలు ఎత్తుకెల్లి అమ్ముకుంటున్న దొంగల ముఠాను బసంత్ నగర్ పోలీసులు వాహన తనిఖీ లో అనుమానాస్పద స్థితిలో ఒక యువకున్ని పట్టుకొన్న విచారించగా బైకుల దొంగతనాలకు పాల్పడుతున్నట్లుగా అతను తెలపడంతో పూర్తిగా విచారించగా ఆరుగురు సభ్యుల ముఠా ఉన్నట్లుగా పేర్కొన్నారు.అందులో ఐదుగురు సభ్యులను పట్టుకోగా ముగ్గురు మైనర్లు, ఒక్కరు పారిపోగా ఇద్దరినీ అదుపులోకి తీసుకున్నట్లుగా పెద్దపల్లి డిసిపి కరుణాకర్ పేర్కొన్నారు నిందితుల వద్ద 6 ద్విచక్ర వాహనాలను స్వాధీన పరుచుకున్నట్లుగా వెల్లడించారు..ఈ కార్యక్రమం లో ఏ సి పి గజ్జి కృష్ణ యాదవ్, ఎస్. ఐ రాందేని స్వామి, సిబ్బంది పాల్గొన్నారు.ఈ కేసులో శ్రద్ధ తీసుకొని నిందితులను పట్టుకున్న ఇద్దరి కానిస్టేబుల్ కు పెద్దపల్లి డిసిపి రివార్డులు అందజేశారు.





# బిజినెస్




## పన్ను చెల్లింపుదార్లకు అలర్ట్..
## ఎల్‌టీసీజీ రూ.1.25 లక్షల లోపు ఉంటే

మీరు పన్ను చెల్లిస్తుంటారా? షేర్లు అమ్మితే లాభాలు వచ్చాయా? అయితే, మీకో గుడ్ న్యూస్! రూ.1.25 లక్షల లోపు లాంగ్ టర్మ్ క్యాపిటల్ గెయిన్స్ (ఎల్‌టీసీజీ.. షేర్లు, వంటివి విక్రయించగా వచ్చిన లాభం) ఉన్న వారు ఇకపై ఐటీఆర్-1 (సహజ్) లేదా ఐటీఆర్-4 (సుగమ్) ద్వారా ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్నులు దాఖలు చేయొచ్చని సెంట్రల్ బోర్డు ఆఫ్ డైరెక్ట్ ట్యాక్సెస్ (సీబీడీటీ) తాజాగా వెల్లడించింది.ఇప్పటివరకూ ఎల్‌టీజీసీ ఎంత స్వల్పంగా ఉన్నా పన్నుచెల్లింపుదార్లు సంక్లిష్టమైన ఐటీఆర్-2 ద్వారా రిటర్నులు దాఖలు చేయాల్సి వచ్చేది. దీంతో, చిన్న మదుపర్లు, జీతాలు పొందే ఉద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొనేవారు.ఇక వార్షిక ఆదాయం 50 లక్షల లోపు ఉన్నవారికి మాత్రమే ఈ మినహాయింపు వర్తిస్తుందని సీబీడీటీ పేర్కొంది. సెక్షన్ 112ఏ పరిధిలోని ఎల్‌టీసీజీ అంటే.. ఈక్విటీ షేర్లు, ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్, బిజినెస్ ట్రస్ట్ యూనిట్స్, ఇతరత్రా విక్రయాలపై వచ్చిన లాభాలకే ఇది వర్తిస్తుందని వెల్లడించింది.సీబీడీటీ ప్రకటన ప్రకారం, ఎల్‌టీసీజీ రూ.1.25 లక్షల కంటే ఎక్కువ ఉంటే ఎప్పటిలాగే ఐటీఆర్-2 లేదా ఐటీఆర్-3 రిటర్నులు దాఖలు చేయాల్సి ఉంటుంది. స్వల్పకాలిక క్యాపిటల్ గెయిన్స్, స్థిరాస్థుల అమ్మకం ద్వారా లాభాలు, గతేదాడి నష్టాలను క్యారీ ఫార్వర్డ్ చేసిన సందర్భాల్లోనూ యథాప్రకారం మునుపటి పద్ధతిలోనే ఐటీఆర్ దాఖలు చేయాల్సి ఉంటుంది.ఈ నిర్ణయంతో చిన్న మదుపర్లు, ఉద్యోగులకు మేలు చేకూరనుంది. ఐటీఆర్ ఫైలింగ్ సులభతరం కానుంది.



## దిగొచ్చిన పసిడి..

బంగారం.. భారతీయ సంప్రదాయంలో ఒక భాగం. పండగలు, పెళ్లిళ్లకు ఎంతో కొంత పసిడి కొనుగోలు చేయడం మనోళ్ల ఆనవాయితీ. ఒక దశలో భారీగా పెరిగి ఒక లక్ష రూపాయలకు దగ్గరలో చేరుకున్న పసిడి ధరలు క్రమంగా తగ్గుముఖం పట్టాయి. గురువారం ఒక్క రోజు తులం బంగారం రూ. 2,300 తగ్గింది.బంగారం ధరలు గురువారం భారీగా తగ్గాయి ఒక్క రోజులోనే తులం బంగారం రూ. 2,300 తగ్గింది. మార్కెట్‌లో 24 క్యారెట్ల బంగారం రూ. 95,700 ఉండగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 87,750గా ఉంది. ఇక కిలో వెండి దర రూ. 99,900 పలుకుతోంది. బంగారం ధరలు ఒక దశలో భారీగా పెరిగి ఒక లక్ష రూపాయలకు దగ్గరలో చేరుకుంది. అక్కడ నుంచి తగ్గుముఖం పట్టింది. బంగారం ధరలు తగ్గడానికి ప్రధానంగా అంతర్జాతీయంగా ఉన్నటువంటి పరిస్థితులు కారణంగా చెప్పవచ్చు. దీనికి తోడు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చేసినటువంటి ప్రకటన కారణంగా స్టాక్ మార్కెట్స్ పాజిటివ్‌గా స్పందిస్తున్నాయి.చైనాతో వాణిజ్య చర్చలు జరిపేందుకు సిద్ధంగా ఉన్నామని ఇటీవల డోనాల్డ్ ట్రంప్ ప్రకటన చేసిన విషయం తెలిసిందే. అలాగే ఇతర దేశాలతో కూడా సంప్రదింపులు జరిపేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ కారణంగా బంగారం ధరలు తగ్గుముఖం పడుతున్నాయి. ప్రస్తుతం ఉన్నటువంటి పరిస్థితులు ఇలాగే కొనసాగినట్లయితే బంగారం ధరలు భారీగా తగ్గే అవకాశం ఉందని నిపుణులు పేర్కొంటున్నారు. డాలర్ విలువ పెరిగే కొద్దీ బంగారం ధర భారీగా తగ్గుతుందని కూడా సూచన చేస్తున్నారు.కొనుగోళ్లలో అదే జోరు...కాగా అక్షయ తృతీయ రోజున పసిడికి డిమాండ్ తగ్గలేదు. బుధవారం (ఏప్రిల్ 30) బంగారం కొనుగోళ్లు భారీగానే జరిగాయి. అక్షయ తృతీయ రోజున బంగారం కొనుగోలు చేస్తే మంచి జరుగుతుందని భావిస్తారు. అందుకే మార్కెట్లో అధిక ధరలు ఉన్నప్పటికీ కొనుగోళ్లు ఏ మాత్రం తగ్గలేదు. గత ఏడాది కాలంలో బంగారం ధరలు వేగంగా పెరుగుతూ ప్రస్తుతం తులం బంగారం రూ.లక్షకు చేరువలో ఉంది. అయినప్పటికీ, ఈ అక్షయ తృతీయ నాడు బంగారం, వెండి కొనుగోళు చురుగ్గానే సాగాయని ఆభరణాల వర్తకులు చెబుతున్నారు. విక్రయాల పరిమాణం మాత్రం గత ఏడాదిలాగే 20 టన్నుల స్థాయిలో ఉండవచ్చని అసోసియేషన్ చైర్మన్ రాజేశ్ రోక్డే అన్నారు.బంగారం స్వచ్ఛమైనదా కాదా, ఇలా చెక్ చేయండి.. బంగారం స్వచ్ఛతను గుర్తించడానికి (ఇండియన్ స్టాండర్డ్ ఆర్గనైజేషన్) హాల్ మార్కులను ఇస్తుంది. 24 క్యారెట్ల బంగారం 99.9 శాతం స్వచ్ఛమైనది. 22 క్యారెట్ల బంగారం దాదాపు 91 శాతం స్వచ్ఛమైనది. 22 క్యారెట్ల బంగారంలో రాగి, వెండి, జింక్ వంటి 9% ఇతర లోహాలను కలిపి ఆభరణాలు తయారు చేస్తారు. 22 క్యారెట్ల బంగారం 0.916 స్వచ్ఛతను కలిగి ఉండాలి (22/24 = 0.916). 24 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 999 అని, 23 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 958 అని, 22 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 916 అని, 21 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 875, 18 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 750 అని రాసి ఉంటుంది. 24 క్యారెట్ల బంగారంలో ఎలాంటి కల్తీ ఉండదు.



# ఆరోగ్యం- మహాభాగ్యం

## బాధ్యతల్లో బందీ!

కార్పొరేట్ సంస్థల విజయాల్లో మహిళా నాయకులు కీలకపాత్ర పోషిస్తున్నారు. అదే సమయంలో.. వారి ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో మాత్రం వెనకబడి పోతున్నారు. నాయకత్వ బాధ్యతల్లో ఉన్న మహిళలు.. ఆ విధుల్లో బందీలుగా మారుతున్నారు. అనేక మానసిక, శారీరక ఆరోగ్య సమస్యలను కొని తెచ్చుకుంటున్నారు. ఈ విషయాలను పలు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. సంస్థల అభివృద్ధి కోసం కృషిచేస్తున్నవారి శ్రేయస్సును కార్పొరేట్ సంస్థలు గాలికి వదిలేస్తున్నాయని విమర్శిస్తున్నాయి.

కార్పొరేట్ సంస్థలను విజయతీరాలకు చేర్చాలంటే ఎన్నో అడ్డంకులను అధిగమించాలి. మరెన్నో సవాళ్లను ఎదుర్కోవాలి. ఈక్రమంలో నాయకత్వ స్థానాల్లో కీలకంగా ఉన్న మహిళలు తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురవుతున్నారట. ఈ సమస్య కంటికి కనిపించకుండా.. చాపకింది నీరులా విస్తరిస్తున్నదట. ఫలితంగా, లేడీబాస్‌లు ఎక్కువగా బర్న్ అవుట్ అవుతున్నారు. ఈ సంక్షోభం.. భవిష్యత్తులో తీవ్రమైన దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు దారితీసే ప్రమాదం ఉన్నదని మానసిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇందుకు ప్రధాన కారణం.. మహిళలు ద్విపాత్రాభినయం చేయడమేనని చెబుతున్నారు. నాయకత్వ స్థానాల్లో ఉన్న మహిళలు.. వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకోవడంతోపాటు ఊపిరి సలపని పనులతో సతమతం అవుతుంటారు. అదే సమయంలో ఇంటి బాధ్యతలను కూడా నిర్వహిస్తుంటారు. ఇక పురుషులతో పోలిస్తే.. మహిళా నాయకులపైనే అధిక అంచనాలు ఉంటున్నాయి. ఈ కారణం కూడా వారిపై ఒత్తిడిని పెంచుతున్నదని ప్రముఖ కన్సల్టింగ్ సంస్థలు నిర్వహించిన అధ్యయనాల్లో తేల్చాయి. ఉన్నత స్థానాల్లో ఉండే పురుషుల్లో 31శాతం మంది మెంటల్లీ బర్న్ అవుట్ అవుతుండగా.. మహిళల వాటా 43 శాతం ఉన్నదని వెల్లడిస్తున్నాయి. పెద్దస్థాయిలో పని ఒత్తిడిని ఎదుర్కొంటున్న మహిళల్లో హృద్రోగాలు వచ్చే అవకాశం 50% ఎక్కువగా ఉన్నదని తేలింది.ఆందోళన, నిరాశలో కూరుకుపోయే ప్రమాదం పురుషులతో పోలిస్తే.. 1.6 రెట్లు ఎక్కువట. అధిక ఒత్తిడితో పనిచేసే మహిళల్లో నిద్రలేమి, జీవక్రియలు మందగించడం, రోగ నిరోధక వ్యవస్థ పనితీరు కూడా తగ్గే అవకాశం ఎక్కువగా ఉంటుంది. బర్న్ అవుట్స్.. రక్తపోటు, మధుమేహం ప్రమాదాన్ని పెంచుతాయని అమెరికన్ హార్ట్ అసోసియేషన్ కూడా హెచ్చరిస్తున్నది. అయితే.. మహిళా నాయకుల్లో ఈ వర్క్ ఓవర్‌లోడ్, బర్న్ అవుట్‌ను పరిష్కరించడం కేవలం వ్యక్తిగత బాధ్యత కాదనీ, నేరుగా ఎదుర్కోవాల్సిన సంస్థాగత సవాలు అని అంటున్నారు మానసిక నిపుణులు. కార్పొరేట్ కంపెనీలు తమ మహిళా నాయకుల ఆరోగ్యం, శ్రేయస్సును కాపాడటానికి విశ్వసనీయ వ్యూహాలను అభివృద్ధి చేయాలని సూచిస్తున్నారు. సౌకర్యవంతమైన పని వసతులు, మానసిక ఆరోగ్య వనరులు, నిర్మాణాత్మక మార్గదర్శక కార్యక్రమాలు నిర్వహించాలని చెబుతున్నారు. చివరగా.. వ్యాపారంలో విజయం సాధించాలంటే.. దానికి నాయకత్వం వహించేవారి ఆరోగ్యంపైనా శ్రద్ధ చూపాలి. అందులోనూ మహిళలపై మరింత ఎక్కువ ఫోకస్ పెట్టాలి. వారి ఆరోగ్యం, మానసిక శ్రేయస్సుకు ప్రాధాన్యతనిచ్చే సంస్థలు.. అగ్రశ్రేణి ప్రతిభను నిలుపుకోవడంతోపాటు మరింత స్థిరమైన అభివృద్ధిని సాధిస్తాయని నిపుణులు చెప్పుకొస్తున్నారు.





## నడకే దివ్యౌషధం

జీవనశైలిలో మార్పులు, శారీరక శ్రమ తగ్గడం వల్ల.. హృద్రోగ బాధితులు పెరుగుతున్నారు. 30 ఏండ్లకే గుండె జబ్బులను స్వాగతిస్తున్నారు. ఇలాంటివారు సరైన జీవనశైలిని పాటించడం ద్వారా ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా, నడకను దినచర్యలో భాగం చేసుకుంటే.. హృదయం తేలికపడుతుందని అంటున్నారు. రోజూ కనీసం అరగంట వాకింగ్ చేస్తే.. ఆరోగ్యాన్ని నియంత్రణలో ఉంచుకోవచ్చని చెబుతున్నారు.గుండె జబ్బు వచ్చిందంటే.. వ్యాయామానికి దూరం అవుతుంటారు. కేవలం మందులు, ఆహారంలో జాగ్రత్తలతోనే ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని అనుకుంటారు. వ్యాయామం చేస్తే గుండెపై భారం పడుతుందనీ, ఇట్టే అలసిపోతామని అనుకుంటారు. కానీ, హృద్రోగులకు నడకకు మించిన వ్యాయామం లేదు. మందులు, ఆహారంతోపాటు రోజూ అరగంట నడక వల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.మొదటి ఐదు నిమిషాలు చాలా నెమ్మదిగా నడవాలి. దీంతో వ్యాయాయానికి శరీరం సిద్ధమవుతుంది. నిదానంగా వేగాన్ని పెంచుకుంటూ పోవాలి. మళ్లీ వేగాన్ని నెమ్మదిగా తగ్గించుకుంటూ రావాలి. అలాకాకుండా ఒకేసారి నడక వేగాన్ని తగ్గిస్తే.. తలతిరగడం లాంటి సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉంటుంది.ఎక్కువ వేగంతో తక్కువ దూరం నడవడం కన్నా.. తక్కువ వేగంతో ఎక్కువ దూరం నడిస్తే మంచి ఫలితం ఉంటుంది.కడుపు నిండా తిన్న తర్వాత వాకింగ్ చేయడం అంతమంచిది కాదు.నడక వల్ల గుండె వేగంతోపాటు శ్వాసరేటు క్రమబద్ధంగా పెరుగుతుంది. రక్తంలో ఆక్సిజన్ స్థాయులూ పెరిగి.. గుండె, ఊపిరితిత్తులు బలోపేతం అవుతాయి. రోజూ అరగంట నడవడం వల్ల రక్తపోటు తగ్గడంతోపాటు, రక్తంలో గ్లూకోజ్ అదుపులో ఉంటుంది. కొలెస్ట్రాల్ తగ్గుతుంది. కండరాల సామర్థ్యం మెరుగవుతుంది.

## పెసర ఉప్మా బైట్స్

పెసర ఉప్మా బైట్స్ కోసం పెసలు, బియ్యం కలిపి రెండు గంటల పాటు నానబెట్టుకోవాలి. తర్వాత పచ్చిమిరప, అల్లం, జీలకర్ర, కొద్దిగా ఉప్పు వేసి గ్రైండ్ చేసి పక్కకు పెట్టుకోవాలి.

పెసర ఉప్మా బైట్స్

కావలసిన పదార్థాలు



ఉప్మారవ్వ: కప్పు
పెసర్లు: రెండు కప్పు
బియ్యం: అరకప్పు
జీలకర్ర: పావు స్పూను
అల్లం : చిన్న ముక్క
పచ్చిమిరపకాయలు: రెండు
పోపు గింజలు: స్పూను
నూనె: టేబుల్ స్పూను
ఉప్పు: తగినంత

తయారీ విధానం

పెసర ఉప్మా బైట్స్ కోసం పెసలు, బియ్యం కలిపి రెండు గంటల పాటు నానబెట్టుకోవాలి. తర్వాత పచ్చిమిరప, అల్లం, జీలకర్ర, కొద్దిగా ఉప్పు వేసి గ్రైండ్ చేసి పక్కకు పెట్టుకోవాలి. పొయ్యి మీద చిన్న గిన్నె పెట్టి అందులో నూనె వేసి కాగాక పోపు గింజలు వేయాలి. అందులో రెండున్నర కప్పుల నీళ్లు పోసి, ఉప్మాకు తగినంత ఉప్పు వేసి ఉప్మారవ్వ పోసి ఉండలు కట్టకుండా కలపాలి.ఉడికిన తర్వాత దించేయాలి. ఇది కాస్త జారుడుగా ఉంటే మేలు. ఇప్పుడు పొయ్యి మీద పెనం పెట్టి పెసరపిండి అట్టు పోసి, ఉప్మా దాని మీద పల్చగా రాయాలి. తీసిన తర్వాత రోల్‌లాగా గుండ్రంగా చుట్టి, రెండు అంగుళాల ముక్కలుగా కోసి మరోసారి పెనం మీద రెండు వైపులా వేయించాలి. చట్నీతో సర్వ్ చేస్తే టిఫిన్ పెసరట్టు కాస్తా స్నాక్ పెసర ఉప్మా అయిపోతుంది!